పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 9, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు





సంవత్సర కాలంగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఎదురీత

పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని ప్రభుత్వం

గాడితప్పుతున్న పంచాయతీ పాలన

గ్రామ కార్యదర్శులపై పెరుగుతున్న భారం

నిధుల గండం... అభివృద్ధికి ఆటంకం

కేంద్ర నిధులు కూడా బంద్...

2 లో..

## సర్పంచులు లేక నిధులు రాక

# గ్రామ పంచాయతీల ఎదురుచూపు

**వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త :** గత ప్రభుత్వ హయంలో దేశవ్యాప్తంగా గ్రామపంచాయతీ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛభారత్ అవార్డుల ఎంపికలో 20 ఉత్తమ గ్రామపంచాయతీల అవార్డుల్లో 19 అవార్డులు తెలంగాణ గ్రామపంచాయతీలే గెలుచుకొని దేశస్థాయిలో తెలంగాణ గ్రామ పంచాయతీలు పట్టుకొమ్మలుగా విలసిల్లుతున్న తరుణంలో సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సర కాలం పూర్తయింది. ఇంతవరకు పంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించకపోవడంతో గ్రామపంచాయతీలు తీవ్ర దుర్భిక్షంలో కొట్టుమిట్టాడుతున్నాయి.సరిగ్గా గత ఫిబ్రవరి 2వ తేదీన సర్పంచుల కాలం పూర్తయి నేటికీ సంవత్సర కాలం పూర్తయింది. అప్పటినుండే కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్యదర్శులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించింది. అయితే అప్పుడు సర్పంచులు లేకపోవడంతో గ్రామ కార్యదర్శులను ఇన్చార్జిలుగా నియమించడంతో ..

16 లో..



స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలి

10 యేండ్లు పాలించిన కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిండు

రైతును రాజు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసింది

మంత్రి సీతక్క

## ప్రభుత్వ పథకాలను

# ప్రజల్లోకి తీసుకుపోవాలి

**ములుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

ఈరోజు ములుగు మండలం లోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ గారి అధ్యక్షతన నిర్వహించిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.

16లో



## వసతిగృహాల నిర్వహణలో

# నిర్లక్ష్యం ఉపేక్షించం

### గూడూరులో పర్యటించిన జిల్లా కలెక్టర్

**గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

వసతిగృహాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గూడూరులో నిర్వహిస్తున్న గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలతో పాటు మండలంలోని బ్రాహ్మణపల్లిలో నిర్వహిస్తున్న కస్తూర్బాగాంధీ బాలికల గురుకులాన్ని జిల్లా కలెక్టర్ శనివారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతిగృహాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను సంబంధిత వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు.

# సర్పంచులు లేక నిధులు రాక గ్రామ పంచాయతీల ఎదురుచూపు

గ్రామ కార్యదర్శులు ఆనందంతో బాధ్యతలు స్వీకరించారు. గ్రామపంచాయతీలో పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు, వీధి దీపాలు, బ్లీచింగ్ పౌడర్, చీపుర్లు ఇలా చెప్పుకుంటూ పోతే సర్వం గ్రామ కార్యదర్శులు తమ జేబుల నుండి పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామ పంచాయతీ కార్యదర్శులు లబోదిబోమంటున్నారు.వరంగల్ జిల్లాలో 323 గ్రామ పంచాయతీలలో 310 మంది గ్రామ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు సగటున ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి మూడు లక్షలకు పైగా అప్పులు తెచ్చి గ్రామపంచాయతీ నిర్వహణ కోసం ఖర్చు పెట్టినట్లు వాపోతున్నారు. నెలకో రెండు నెలలకో నిధులు వస్తాయని గ్రామ కార్యదర్శులు చెప్పడంతో గ్రామపంచాయతీ నిర్వహణకు కావలసిన సామాగ్రి కొన్ని ఎలక్ట్రిక్ షాపులు, మరికొన్ని కిరాణా షాపులు ఉద్దెర ఇచ్చారు. అయితే ప్రభుత్వం గత సంవత్సర కాలంగా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామ కార్యదర్శులకు తలనొప్పిగా మారింది. కొన్ని గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య సిబ్బందికి కూడా వేతనాలతో పాటు పారిశుద్ధ్యనికి సంబంధించి సామాగ్రి కూడా వీరే భరించవలసిన పరిస్థితి ఏర్పడింది. గ్రామ పంచాయతీల నిర్వహణ కోసం గ్రామపంచాయతీ కార్యదర్శి సగటున ఇప్పటివరకు దాదాపు 3 లక్షలకు పైగా అప్పులు తెచ్చి పెట్టినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.

**కేంద్ర నిధులు కూడా బంద్...**

గ్రామ పంచాయితీలకు సర్పంచులు లేకపోవడంతో ఆనవాయితీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం కూడా విడుదల చేయవలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా విడుదల చేయకపోవడంతో గ్రామ పంచాయితీ నిర్వహణ కు నిధుల కొరత ఏర్పడింది. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కష్టంగా మారింది. ఇప్పటికైనా తక్షణమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించి ఆర్థిక ఇబ్బందుల నుండి మమ్మల్ని గట్టెక్కించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులతో పాటు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

**గుగులోతు యాకూబ్**

**అధ్యక్షులు,పంచాయతీ కార్యదర్శి సంఘం,వరంగల్ జిల్లా**



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమం మా గ్రామ పంచాయతీ కార్యదర్శులే నిర్వహిస్తున్నారు. అయితే ఆ కార్యక్రమాలన్నీ ఏ శాఖకు సంబంధించినవి అయితే ఆ శాఖ అధికారులు తమ ఖాతాలో వేసుకుంటున్నారు. సెలవు రోజుల్లో కూడా మాకు పనులు అప్పగిస్తున్నారు. సంవత్సర కాలంగా అప్పులు తెచ్చి గ్రామపంచాయతీ నిర్వహణకు మేము ఖర్చు పెడుతున్నాం. ఇప్పటికైనా వెంటనే గ్రామపంచాయతీ ఎన్నిక లు నిర్వహించి మమ్మల్ని విముక్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి..

## కేయూ రాజనీతి శాస్త్ర విభాగంలో జాతీయ సదస్సు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్సు విభాగం అధ్వర్యంలో రెండురోజుల జాతీయ సదస్సు కోయిలేషన్ పాలిటిక్స్ అండ్ డెమోక్రసీ ఇన్




ఇండియన్ సొసైటీ అనే అంశం పై మార్చి 21-22 తేదీలల్లో నిర్వహిస్తునట్టు, దీనికి సంబందించిన గోడ పత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, డీన్, ఆచార్య టి. మనోహర్‌తో కలిసి శనివారం కమిటీహాల్‌లో అవిష్కరించినట్టు విభాగ అధిపతి డాక్టర్ సంకేనేని వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠ్య ప్రణాళిక అధ్యక్షుడు డాక్టర్ గడ్డం కృష్ణయ్య, డాక్టర్ వి.సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, ప్రశాంత్ కల్లేపల్లి పాల్గొన్నారు.

## కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో జాతీయసదస్సు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మనజ్మేంట్, ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్, వరంగల్ బ్రాంచ్ సముయుక్తంగా రెండు రోజుల జాతీయ సదస్సు"న్యూ హారిజన్స్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ డ్యూరింగ్ 21ఫస్ట్ సెంచరీ చాలెంజెస్ అండ్ అపార్చునుటీస్" అనే అంశంపై మార్చి నెల12, 13 తేదీల్లో నిర్వహిస్తునట్టు, దీనికి సంబందించిన గోడ పత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, డీన్, ఆచార్య పి.అమరావేణి తో కలిసి అవిష్కరించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. అమరావేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠ్య ప్రణాళిక అధ్యక్షుడు ఆచార్య రాజేందర్ కట్ల, పి.జి.కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మీ, ఆచార్య ఎస్.నరసింహచారి, డాక్టర్ కే.ఫణింద్రకుమార్‌తో పాటు సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల పాల్గొన్నారు.



## అరుణాచల గిరి ప్రదక్షిణకు వరంగల్। డిపో ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

*ఫిబ్రవరి 8, ప్రభాతవార్త బాలసముద్రం :*

తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణకు వెళ్లాలని భావించే భక్తులకు ఆర్టీసీ శుభవార్త తెలియజేసింది. పౌర్ణమి సందర్భంగా ఫిబ్రవరి 12 (బుధవారం) న జరిగే అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టి జి ఎస్ ఆర్ టి సి వరంగల్1 డిపో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ప్రత్యేక బస్సు ఫిబ్రవరి 10 (సోమవారం) మధ్యాహ్నం 03:00 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి ప్రయాణాన్ని ప్రారంభించి, ఆంధ్రప్రదేశ్‌లోని కాణిపాక వినాయకుని ఆలయం మరియు వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించిన అనంతరం అరుణాచలానికి చేరుకుంటుంది. భక్తులు అక్కడ గిరి ప్రదక్షిణ ముగించుకున్న తర్వాత తిరిగి హన్మకొండ చేరుకుంటారు. టూర్ ప్యాకేజీ వివరాలు: పెద్దల టికెట్: ..4500 పిల్లల టికెట్: ..3000 భాగంగా చేర్చిన సౌకర్యాలు: అన్ని టోల్ చార్జీలు, బోర్డర్ టాక్స్ ఇతర సెస్ చార్జీలు. మరిన్ని వివరాలకు ఈ నంబ ర్లకు 9959226047, 9494107944, 7382855793 ఫోన్ చేయాలని వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ కోకన్వీనర్‌గా సునిల్

*గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

ఎమ్మార్పీఎస్ మండల కోకన్వీనర్‌గా గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన



హెచ్చు సునిల్ నియామకమయ్యారు. ఈమేరకు శనివారం గూడూరులో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్యమాదిగ ఈ నియామకాన్ని ప్రకటించారు. కాగా తన నియామకం పట్ల సునిల్ కృతజ్ఞతలు తెలిపారు.

## గూడూరులో బిజెపి సంబురాలు

*గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయఢంకా మోగించడాన్ని హర్షిస్తూ గూడూరులో ఆ పార్టీ శ్రేణులు శనివవారం సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా పేల్చి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పలువురు పాల్గొన్నారు.



## ఘర్షణపడిన విద్యార్థులపై కమిటీ రిపోర్ట్ అనంతరం చర్యలు




*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ కామన్ మెస్, గణపతి దేవా హాస్టల్ ఇంటిగ్రేటెడ్ విద్యార్థుల ఘర్షణల దృష్ట్యా విశ్వవిద్యాలయ కమిటీహాల్‌లో, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి సమక్షంలో విభాగ అధిపతుల, సంబందిత అధికారుల సమావేశం జరిగినట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఇంటిగ్రేటెడ్ విద్యార్థులు మధ్య జరిగిన ఘర్షణకు సంబందించిన పూర్వాపరాలు చర్చించినట్టు, దీనికి సంబంధించి అధ్యాపకులతో ఒక కమిటీని నియమిస్తునట్టు, కమిటీ నిర్ణయం మేరకు విద్యార్థులుపై చర్యలు తిసుకోనునట్టు, అదేవిధంగా విశ్వవిద్యాలయంలో ఉన్న అనధికార బోర్డర్‌ల విషయం పై పోలీస్ అధికారులతో సంప్రదించనునట్టు, విశ్వవిద్యాలయ వ్యూహాత్మక ప్రదేశాలలో సి.సి కెమెరాల ఏర్పాటు కూడా చేపట్టానునట్టు, తదనుగుణంగా నిర్ణయాలు తిసుకునట్టు ఆచార్య రామచంద్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు, ప్రిన్సిపాల్‌లు, విభాగాదిపతులు, హాస్టల్ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా మధ్యహ్నాం జాయింట్ డైరెక్టర్‌లతో సమావేశం అయ్యారు.

**– సంఘటనపై కమిటీ ఏర్పాటు..:**

ఈనెల 7 వ తేదిన కామన్ మెస్‌లో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ చైర్మన్‌గా, ఆచార్య టి .మనోహర్, ఆచార్య జి.హనుమంత్, ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి, డాక్టర్ టి.శాస్త్రి, డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, డాక్టర్ కే. సుజాత మెంబెర్‌లుగా, కాంపస్ కళాశాల సహాయ రిజిస్ట్రార్ పి.శ్రీధర్ మెంబెర్ కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసారు, ఈ కమిటీ వారంరోజులలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం జరిపి తన రిపోర్ట్ సబ్మిట్ చేయాలనీ, ముందు ముందు ఇటువంటి సంఘటనలు జరుగు కుండా తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించాలని ఆర్డర్‌లో పేర్కొన్నారు.

## చిన్నారి వైద్యనికి సహకరించడం అభినందనీయం

**కేసముద్రం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

రక్తానికి సంబంధించి అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి వైద్యం కోసం విరాళాలు సేకరించేందకు కృషి చేసిన మండలంలోని కల్వలకు చెందిన రాజేష్, హేమలత దంపతులను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అభినందించారు. జిల్లా కేంద్రానికి చెందిన గార వినోద్‌కుమార్, విజయ దంపతుల కుమార్తె విశృతప్రియాన్షి అరుదైన వ్యాధితో భాధపడుతూ అందుకు ఖరీదైన చికిత్స అవసరమైనందును దాతల సహాయాన్ని అర్థించారు. ఇందుకు స్పందించిన కల్వలకు చెందిన రాజేష్ దంపతులు తమ బంధువులు, మిత్రులు, తెలిసినవారి ద్వారా రూ.3.13 లక్షలు సేకరించి చైర్మన్ చేతుల మీదుగా శనివారి చిన్నారి తల్లిదండ్రులకు అప్పగించారు. చైర్మన్ కూడా తనవంతు సాయంగా రూ.5వేలు అందించారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గార్ల, ఫిబ్రవరి8 (ప్రభాతవార్త):

ప్రస్తుతం సమాజంలో హైటెక్ మోసాలు, స్మార్ట్‌ఫోన్, యాప్‌ల ద్వారా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, చట్టాలపట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో విజ్ఞాన సదస్సు నిర్వహించి ప్రభుత్వ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు విద్యార్థి దశనుండియే ప్రభుత్వ చట్టాలపై అవగాహన కలిగి విజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్ వాడకం, ఆన్‌లైన్ ద్వారానే అన్ని విధాల పనులు, డబ్బుల మారి ్పడిలు ఆన్‌లైన్ ద్వారానే జరగడంతో మోసాలకు సులువైందని సూచించారు. రోజుకో తీరుగా వివిధ రకాలుగా యాప్‌ల ద్వారాగాని, కొత్తరకంగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని జాగ్రత్తలు



వహించాని సూచించారు. అపరిచితులు, అపరిచితుల ఫోన్‌నెంబర్ల పట్ల జాగ్రత్త వహిస్తు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల, తమ తల్లిదండ్రుల పట్ల బాధ్యత కలిగిఉండాలని, బాల్యవివాహాల చట్టం, ఫోక్సో చట్టం, బాలకార్మికుల చట్టం, వరకట్న వేదింపుల చట్టం, కొత్తచట్టాలు వాటి ప్రయోజనాలు, సద్వినియోగం చేసుకోవాల్సి తీరుపట్ల వివరిస్తు అవగాహన కల్పించారు. అనంతరం న్యాయవాది జంపాల విశ్వ రచించిన విద్యవైద్యం జాతీయకరణ పుస్తకాన్ని గార్ల బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై రియాజ్‌పాష, స్థానిక న్యావాదులతో కలిసి ఆవిష్కరించారు. గార్ల బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై రియాజ్‌పాషలతో కలిసి జిల్లా జూనియర్ సవిల్‌జడ్జి తిరుపతిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తొలుత జిల్లా జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి మండల పరిధి మద్దిగూడెంలోని శ్రీవేటవెంకటేశ్వ స్వామి ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాసంస్థ బాధ్యులు ముక్కెర మల్లయ్య, గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్, ఎస్సై షేక్ రియాజ్‌పాష, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, స్థానిక న్యాయవాదులు జంపాలవిశ్వ, కృష్ణారెడ్డి, ఎం.లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలిస్‌సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడానికి చర్యలు

గార్ల, ఫిబ్రవరి8 (ప్రభాతవార్త):



రైతులకు, ప్రజలకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ అందించడానికి రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ డిఈ విజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని చాపలమార్కెట్ బజార్‌లో విద్యుత్ ఏఈ మహేంద్రబాబు ఆధ్వర్యంలో సిబ్బందితో ఏర్పాటు చేసిన 100కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ నిర్వహిస్తున్న సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మండలంలో అధికంగా విద్యుత్ లోడ్ పడుతున్న ట్రాన్స్‌ఫార్మర్లకు తోడుగా మరో నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లను కొత్తగా ఏర్పాటు చేసినట్లు విద్యుత్ ఏఈ మహేంద్రబాబు తెలిపారు. విద్యుత్‌ను వృధాచేయకుండా అవసరం ఉన్నంత వరకు సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో విద్యుత్ ఫోర్‌మెన్ సాంబమూర్తి, సిబ్బంది, సిరిపంగి నరేష్, అఫ్రోజ్, తదితరులున్నారు.

# గంజాయి తరలిస్తున్న మహిళా ముఠా గుట్టురట్టు

- 13కిలోలకు పైగా గంజాయి స్వాధీనం

రఘునాథపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :

రైలులో ఇద్దరు మహిళలు ఎండు గంజాయి తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు రఘునాథపల్లి పోలీసులు శనివారం ఉదయం రఘునాథపల్లి రైల్వే స్టేషన్ దగ్గర కాపు కాసి అప్పుడే వచ్చిన కాకతీయ ట్రెన్‌లో తనిఖీ నిర్వహిస్తుండగా పోలీసులను గమనించిన ఇద్దరు మహిళలు ట్రెన్ దిగి పారిపోతుండగా అనుమానం వచ్చిన పోలీసులు వారిని వెంబడించి వెటర్నరీ ఆసుపత్రి వద్ద పట్టుకోవడం జరిగింది. దీంతో పోలీసులు వారి వద్ద ఉన్న బ్యాగులు సోదా చేయగా ఎండు గంజాయిని అక్రమంగా తరలిస్తుండటాన్ని పోలీసులు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపిన వివరాల ప్రకారం....... ఒడిశా రాష్ట్రానికి చెందిన నమిత బిషోయ్ ఆమెతో పాటు ఆమె కూతురు మీనాక్షి బిషోయ్ ఇద్దరూ కలిసి శంకర్ అనే మధ్యవర్తి ద్వారా నాలుగు ఎండు గంజాయి ప్యాకెట్లను తీసుకొని హైదరాబాద్‌కు తరలించే క్రమంలో ముందుగా వారు పూరి నుండి తిరుపతికి వెళ్లే రైలులో బయలుదేరారు. అక్కడినుండి తెనాలి స్టేషన్లో దిగి,మరో నవజీవన్ ఎక్స్‌ప్రెస్ లో వారు హైదరాబాద్ కు వెళ్తుండగా రైలు వరంగల్ చేరుకోగానే వరంగల్ పోలీసులు రైలులో తనిఖీ నిర్వహిస్తుండగా గమనించిన మహిళలు ట్రెన్ దిగి గంజాయి బ్యాగులను ఇక్కడే రహస్య ప్రదేశంలో దాచి ఉంచిన మహిళలు పోలీసులు వెళ్ళిపోగానే దాచి ఉంచిన ఎండు గంజాయి బ్యాగులను తీసుకొని మరో సికింద్రాబాద్ వెళ్లే కాకతీయ ట్రెన్ ఎక్కి ప్రయాణిస్తుండగా స్థానిక పోలీసులకు ఇద్దరు మహిళలు గంజాయి తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు రఘునాథపల్లి రైల్వేస్టేషన్ వద్ద కాపు కాసిన పోలీసులు కాకతీయ ట్రెన్ చేరుకోగానే రైలులో పోలీసులు తనిఖీ చేస్తుండగా గమనించిన మహిళలు ట్రెన్ దిగి మళ్ళీ అదేరీతిలో పారిపోతుండగా వారిపై అనుమానం వచ్చిన పోలీసులు వెంబడించి రఘునాథపల్లి రైల్వేస్టేషన్ వద్ద గల వెటర్నరీ ఆసుపత్రి వద్ద వారిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈసందర్బంగా వారివద్ద ఉన్న బ్యాగులను పోలీసులు తనిఖీ చేయగా ప్రభుత్వ నిషేధిత ఎండుగంజాయిని వారివద్ద ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం వారి వద్ద లభించిన నాలుగు బ్యాగులలో కలిపి 13కిలోల730 గ్రాములుగా పోలీసులు గుర్తించారు. దాని విలువ 3లక్షల 43వేల 250 రూపాయలు ఉన్నట్లు అయన తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో మహారుద్రాభిషేకం

- 4వ,వార్షికోత్సవ సంబురాలకు ఆలయం ముస్తాబు

గార్ల, ఫిబ్రవరి8 (ప్రభాతవార్త):



మండల కేంద్రానికి 1.5కి.మి కూతవేటు దూరంలో గల రాజ్యతండా(వాంప్తతండా) గ్రామంలో గంగమ్మ వరంతో స్వయంభూగా వెలసిన శ్రీశ్రీశ్రీఅన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో ఈనెల10 సోమవారం అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర స్వామికి మహారుద్రాభిషేకం భక్తిశ్రద్దలతో నిర్వహించబడునని ఆలయపూజారి డి.శ్రీనుస్వామి తెలిపారు. ఆలయ నిర్మాణం ప్రాణప్రతిష్ట జరిగి 3వసంతాలు నింపుకొని 4వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్బంగా ఆలయం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించబడునని అందుకు ఆలయం రంగులను అద్దుకొని, స్వామివారు అంగరంగ వైభవంగా ముస్తాబైనారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం, హోమం నిర్వహించబడునని, గ్రామంలోని భక్తులు పసుపు, గంధం రంగు సంప్రదాయ దుస్తులు స్త్రీలు, పురుషులు ధరించి ప్రత్యేక శోభయాత్ర ఉంటుందని పూజారి తెలిపారు. ఈనెల10 సోమవారం పునర్వసు నక్షత్రం రావడం విశేషమని తెల్లవారు జాము గం.5.09లకు వేదపండితులు రామయణం రామాచార్యుల అర్చక బృందంచే నిర్వహించబడే స్వామివారికి మహా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో భక్తులు ప్రతి ఒక్కరు అత్యధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు ప్రాప్తులు కాగలరని ఆయన కోరారు.

### భవన నిర్మాణ కార్మికుల పెండింగ్

# సంక్షేమ పథకాలను విడుదల చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త)

రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం కాలం నుండి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పెండింగ్లో పెట్టి కార్మికులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే విడుదల చేయాలని బిఆర్‌టియు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ అన్నారు. శనివారం పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశం బుర్రి అంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ఏ ఒక్క భవన నిర్మాణ కార్మికునికి సంక్షేమ పథకాలు ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. సంవత్సరంన్నర గడుస్తున్న కార్మిక శాఖ మంత్రిని నియామించకపోవడం చాలా దారుణమన్నారు. బోర్డులో వెలకొద్దు సంక్షేమ పథకాల దరఖాస్తులు



పెండింగ్‌లో ఉన్న కనీస అధికారులు కూడా పరిశీలించకపోవడం ప్రభుత్వ పరిపాలనకు నిదర్శనమన్నారు. వరంగల్ జిల్లాలో 24వేల సంక్షేమ పథకాలల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని అప్రూవల్ చేయకుండా జిల్లాలో ఉన్న లేబర్ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని, నాన్న సాకులు చెప్పి దాటేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సాఫ్ట్వేర్ అప్డేట్ పేరుతో సంవత్సరం కాలం పాటు సమయం వృధా చేశారని అనేక టెక్నికల్ సమస్యలు వచ్చిన పరిష్కరించడానికి ఎఎల్‌వో ఆఫీస్‌లో డాటా ఎంట్రీ ఆపరేటర్ల ను నియామించుకోవడం దారుణం అన్నారు. కార్మిక సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన బోర్డు ద్వారా నిధులు విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతారని ఎన్‌డియుకేయూ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గరికపాటి రాంగోపాల్, మోటూరి జవీన్, బుర్రి సాగర్, విరసారపు రాజ్‌కుమార్, పేతు అశోక్, బానోతు రాము, దాసరి రఘు, బోడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య పాల్పడిన ఆరాధ్య కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకోవాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త)



ఆత్మహత్యకు పాల్పడిన ఆరాధ్య కుటుంబాన్ని అన్నివిధా లుగా ఆదుకోవాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలనగర్‌కు చెందిన గురుకుల బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఆరాధ్య ఉరివేసుకొని తరగతి గదిలో మృతిచెందడం బాధాకరమని, ఇట్టి సంఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ రిజిష్టర్ పోస్టు ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాన్ని అందించారు.

# కాటారం వార్త

# ఎన్నికల విధుల సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల విధులు నిర్వహించు సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పంచాయతీ, మండల, జిల్లా ప్రజా పరిషత్తు ఎన్నికలు నిర్వహణకు సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలు నిర్వహణ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, మాస్టర్ ట్రైనర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా సాగేందుకు అవసరమైన సిబ్బంది నియామకం చేపట్టి,



వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించుటకు సిబ్బందికి శిక్షణ అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను సమగ్రంగా అర్థం చేసుకుని, సక్రమంగా విధులు నిర్వహించడానికి శిక్షణ కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని తెలిపారు. ఎన్నికల విధులకు అవసరమైన సిబ్బందిని సకాలంలో నియమించి, వారికి విధుల నిర్వహణ ప్రక్రియపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు భూపాలపల్లి, కాటారం డివిజన్లు వారిగా షెడ్యూల్ తయారు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ఎన్నికలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, భూపాలపల్లి ఆర్డీఓ రవి, అన్ని మండలాల ఎంపీడీఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పీఠంపై బీజేపీ విజయ సంబరాలు

*కాటారం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*



దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మిఠాయిలను కార్యకర్తలు ఒకరికి ఒకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ఢిల్లీ ప్రజలు నరేంద్ర మోదీ పాలనపై నమ్మకంతో బీజేపీ పార్టీకి ఓటు వేశారని, డబుల్ ఇంజన్ సర్కార్ పై విశ్వాసం తో ఓట్ వేశారని ఢిల్లీ ఎన్నికల విజయం స్ఫూర్తి తో తెలంగాణ రాష్ట్రములో జరిగే 3 ఎ మ్మెల్సీ స్థానాలలో బీజేపీ పార్టీ విజయం సాధిస్తుందని, స్థానిక ఎన్నికల్లో కూడా బీజేపీ పార్టీ అభ్యర్థులను ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చా మండల్ అధ్యక్షులు జిల్లెల శ్రీశైలం, నాయకులు బొంతల రవీందర్ ముదిరాజ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## టీజీయుఎస్ వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ

*కాటారం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*



తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టీజీయుఎస్ )జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాల్ క్యాలెండర్ ను జయశంకర్ జిల్లా ఏసీజీ మండల రవీందర్ రెడ్డి, జయశంకర్ జిల్లా వాసి ఖమ్మం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ సుంకర రాజేశ్వర రావు ఆర్ యుపిపి టీ రాష్ట్ర సాహాధ్యక్షులు గద్దం లక్ష్మయ్య, మహాముత్తారం , మల్లూర్ ఎం ఈఓ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. టీజీయుఎస్ జిల్లా అధ్యక్షులు ఆలోత్ ప్రతాప్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల బదిలీల్లో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న డీఏలను త్వరగా ఉద్యోగులకు చెల్లించాలని , ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీజీయుఎస్ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రవీందర్ మాట్లాడుతూ..పీఆర్ సీ ని వెంటనే ప్రకటించి అమలు పరచాలని మరియు ప్రైమరీ పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని, మధ్యాహ్న భోజన చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ పీ సురేష్, శ్రీనివాస్, కవిత మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిట్యాల లో బిజెపి నాయకుల సంబరాలు

*చిట్యాల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :*



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాలలో గెలుపొందడంపై మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఢిల్లీ ఎన్నికల్లో అవినీతిలో కూరుకుపోయిన ఆమ్ ఆద్మీ పార్టీకి ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో సైతం బిజెపి పార్టీ అధికారంలోకి రాకుండా ఖాయమని మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ జోష్యం చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, సీనియర్ నాయకుడు గుండా సురేష్, ఉపాధ్యక్షుడు గజనాల రవీందర్, సాదా సదానందం, శ్రీహరి, రావుల రాకేష్, అనుప మహేష్, చింతల రాజేందర్, ప్రభాకర్, పిట్టల నాగరాజు, శ్రావణ్, కిషోర్, వల్లాల ప్రవీణ్, రాజు, దశరథం, అజయ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాన ఘాట్ పరిశుభ్రం పారిశుధ్య పనులను

**పర్యవేక్షించిన డిఎల్ పిఓ వీరభద్రయ్య**

*కాళేశ్వరం,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం లో మూడు రోజులుగా జరుగుతున్న మహా కుంభాభిషేకానికి నేడు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి త్రివేణి సంఘమం లో పుణ్య స్నానాలు ఆచరించే ప్రధాన ఘాట్, వివిఐపి ఘాట్ వద్ద రోడ్డుకు ఇరువైపులా పేరుకు పోయిన చెత్త చెదారాన్ని, మట్టి కుప్పలను పారిశుధ్య కార్మికులతో చదును చేయించారు కార్మికులు చేస్తున్న పనులను డివిజనల్ పంచాయతి అధికారి వీరభద్రయ్య పరిశీలించారు. ఎంపిఓ వీరాస్వామి, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



## 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ గద్దె మీద ఎగిరిన కాషాయం

*మహాముత్తారం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

ఢిల్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ పార్టీ అధిక మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో మహాముత్తారం బీజేపీ పార్టీ శ్రేణులు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. మండలంలో యామన్ పల్లిలో నినాదాలు ఇస్తూ, మిఠాయిలు పంచారు. మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ మాట్లాడుతూ.. ప్రజల మనసులో ప్రధాని మోదీ ఉన్నారని , మోదీ నాయకత్వంలో దేశంలో బీజేపీ పార్టీ తిరుగు లేని శక్తిగా ఎదిగిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కల్వచర్ల రాజు, బూత్ అధ్యక్షులు నరేష్, రమేష్, కిరణ్. నాయకులు వంశీ, నితిన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు మహా కుంబాభిషేకం

**వేద మంత్రలతో మార్మోగుతున్న**

**కాళేశ్వర ఆలయం**

**10:42 గంటలకు కుంబాభిషేకం**

**నిర్వహించనున్న తుని**

**తపోవన పిఠాధిపతి**

**భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

*కాళేశ్వరం, పిబ్రవరి 8, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానంలో రుత్వికుల వేద మంత్రోచ్ఛారణల మయం అయ్యింది. నాలుగు దశాబ్దాల తరువాత కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దివ్య క్షేత్రంలో కుంభాభిషేక మహోత్సవం జరుగుతోంది. రెండో రోజు ఆలయంలో వేద పండితులు వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో తెలుగు రాష్ట్రాల నుండి



వచ్చిన రుత్వికులు భాగస్వాములు అవుతుండగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకుంటున్నారు రెండో రోజైన శనివారం ప్రాత: సూక్త మంత్ర పఠనము, ప్రాత:కాల పూజలు, చండీ పారాయణము, సహస్ర ఘటాభిషేకం, చండిహోమం, ప్రదోష కాల పూజలు, హారతి, మంత్ర పుష్పం, చతుర్వేద సేవలు నిర్వహిస్తున్నారు.

**శోభాయమానంగా...**

42 ఏళ్ల తరువాత జరుగుతున్న శంత చండీ మహారుద్ర సహిత ఘట్టా భిషేక, కుంబాభిషేక మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు జిల్లా యంత్రాంగం సకల సౌకర్యాలను ఏర్పాటు చేసింది. కేవలం శివరాత్రి, పుష్కరాల సమయంలో మాత్రమే కళకళలాడే కాళేశ్వరం కుంబాభిషేకంతో భక్తుల కోలాహలంతో శోభాయమానంగా మారింది .

**నేడు ముఖ్య ఘట్టం...**

మూడు రోజుల పాటు జరుగుతున్న కుంభభిషేకం ఉత్సవాలలో భాగంగా అత్యంత ముఖ్యమైన ఘట్టం ఆదివారం జరగనుంది. ఆదివారం 10.42 గంటలకు మహా కుంబాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. తుని తపోవన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి నేతృత్వంలో మహా కుంబాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తారు. ఆదివారం సాయంత్రంతో మూడు రోజుల మహోత్సవ ముగింపు కార్యక్రమం జరగనుంది. భక్తులు కూడా అత్యంత ప్రాధాన్యత ఇచ్చే మహా కుంబాభిషేకం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అత్యంత అరుదుగా జరిగే మహా కుంబాభిషేక ఘట్టం తిలకించేందుకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.



# స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ప్రతి ఒక్కరూ సైనికుల పని చేయాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త )*

బీసీ కులగనణ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి,విపక్షాల విమర్శలను త్రిప్పి కొట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆత్మకూరు మండలం కేంద్రంలోని జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు,దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆత్మకూరు మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన,ఎస్సీ వర్గీకర ణ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ బీసీల దశాబ్దాల పోరాటం బీసీ కులగణన మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగినది అని అన్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది అని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకం అని అన్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు వివరాలు ఇవ్వలేదని మండిపడ్డారు,వీరంతా ఎందుకు సర్వేలో వివరాలు నమోదు చేయలేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుంది అని,తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పేరుతో కుల గణన కార్యక్రమం పగడ్బందీగ నిర్వహించింది అన్నారు.సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత దేశంలోనే తొలుత ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. తీర్పు వెలువడిన ఆరు నెలల్లోనే తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించింది, కమిషన్ సమర్పించిన నివేదికకు ఆమోదం తెలిపిందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకమని,దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందే విధంగా ఏబిసిడి వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,సన్న వడ్లకు 500 రూ బోనస్, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 55 వేల పైగా ఉద్యోగాలు ఇచ్చామని, అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి,స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ కుల గణన,ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి తీర్మానం చేయటం కాంగ్రెస్ పార్టీ మార్క్ విజయమన్నారు.దీనికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం,రాహుల్ గాంధీ ఆలోచన మేరకు కుల గణన పై సర్వే చేసి పూర్తి చేశామని తెలిపారు.రాష్ట్రంలో ఎస్సీల్లోని 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి రిజర్వేషన్లను వర్గీకరించాలని జస్టిస్ అక్తర్ కమిషన్ నివేదిక సమర్పించింది. వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.ఈ సందర్భంగా కూడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు.గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సి న కళ్యాణ లక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ఏకసభ్య కమిషన్ ఎస్సీ ల్లోని 59 ఉపకులాలను 3 గ్రూపులుగా విభజించి 1:9:5 నిష్పత్తిలో రిజర్వేషన్లను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ, దామర మండల అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజినీకర్ ,గోపి మల్లికార్జున్, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు పరికరాల వాసు, బరుపట్ల కిరీటి,మైనార్టీ సెల్ అధ్యక్షులు కాజా, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు, కంచ రవికుమార్, గఫూర్, రాష్ట్ర యువజన నాయకులు రేవురి రణధీర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు తనువుల సందీప్, మండల ఉపాధ్యక్షులు కుండే కృష్ణంరాజు, పరకాల నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కొమ్ముల శ్రవణ్, మండల యూత్ ఉపాధ్యక్షులు మంగ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాడబోయిన రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు భయ్యా కుమారస్వామి, గ్రామ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మండల నాయకులు బోరిగం స్వామి, ఎనకతల రవీందర్, అంబటి రాజస్వామి,మండల వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు,, మండల యూత్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా వ్యతిరేక దోపిడి వర్గాల బడ్జెట్: ఎం సి పి ఐ (యు)

## హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి

*ఫిబ్రవరి 8, ప్రభాతవార్త బాలసముద్రం :*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక దోపిడి వర్గాల అనుకూల బడ్జెట్ను వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ జాతీయ కమిటీల పిలుపుమేరకు శనివారం ఎంపీపీఐ (యు), ఆర్.ఎం.పి.ఐ కమిటీల ఆధ్వర్యంలో హనుమకొండ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎం సి పి ఐ (యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం కేంద్ర బడ్జెట్ను సంపన్న వర్గాల కోసమే ప్రవేశ పెట్టింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి చేయడంలో ఏమాత్రం నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించకుండా మొదటి నుంచి విభజించు, పాలించు అనే విధంగా కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పూర్తిగా సహకరించకుండా విస్మరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ ఇబ్బంది పెడుతుందన్నారు. పేద మధ్యతరగతి సామాజిక వర్గాలకు వ్యతిరేకంగా విద్యా వైద్యము కనీస అవసరాలను తీర్చే విధంగా కేంద్ర బడ్జెట్ లేదన్నారు. తెలంగాణ ప్రజలకు వ్యతిరేకంగా ఉన్న బడ్జెట్ను వెంటనే కేంద్ర ప్రభుత్వం సవరించాలని, తెలంగాణ నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని ఎంసిపిఐ (యు), ఆర్ఎంపీఐ పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ (యు) జిల్లా సహాయకార్యదర్శి నీల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు వక్కల కిషన్, దామర కొండ రమేష్, కమిటీ సభ్యులు మట్టెడ మొగిలి, శ్రీకాంత్, శిరీష, సిద్దు, ప్రేమలత తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.







## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల తీర్పు హర్షనీయం.

### బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ.

*శాయంపేట ,ఫిబ్రవరి 8 ,ప్రభాతవార్త:*

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపి పార్టీకి అద్భుతమైన తీర్పునిచ్చారని రాహుల్ గాంధీ,అరవింద్ కిజ్రివాల్ హామీలను ప్రజలు




నమ్మలేదని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. బిజెపి పార్టీ ఢిల్లీలో విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయమని కాంగ్రెస్, ఆప్ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసిన ప్రజలు తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ నూ గెలిపించారని అన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బిజెపి కి పూర్తి మద్దతుని ఇచ్చారని గుర్తు చేశారు.డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతోందని వెల్లడించారు. రానున్న ఎన్నికల లో ప్రజలు భారతీయ జనతా పార్టీ ని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ విద్యార్థులను సత్కరించిన ప్రిన్సిపాల్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :*

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్




సైన్స్ కళాశాలలోని ఎన్సిసి ఆర్మీవింగ్, ఎయిర్ వింగ్ విభాగాలకు చెందిన ఎం.భావన, బి.నివేదిక, బి ప్రశాంత్, డి.దినేష్ విద్యార్థులు గత నెల 26వ తేదీన న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్కు హాజరయ్యారు. ఈసందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు ఎన్సిసి అని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఎన్సిసి విభాగాలలో చేరితే మంచి క్రమశిక్షణ అలవర్చుకోవచ్చుని, ఎంతవరకు చదువుకున్నప్పటికీ క్రమశిక్షణ లేకపోతే జీవితంలో రాణించలేరని ఆమె అన్నారు. కళాశాల నుండి నలుగురు విద్యార్థులు రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనడం కళాశాలకే ఎంతో గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, ఎన్సిసి అధికారులు డాక్టర్ స్వామి, డాక్టర్ ప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

### సమ్మె కాలపు బెనిఫిట్స్ ఇవ్వాలి

**ములుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** సమగ్ర శిక్షా ఉద్యోగస్తుల సమ్మె కాలపు జీతాలు మరియు నాన్ ఫైనాన్షియల్ అంశాలను పరిష్కరించాలని మంత్రి గారికి వినతి పత్రం. ఈరోజు ములుగు జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు మరియు నాన్ ఫైనాన్షియల్ కు సంబంధించిన అంశాలను తక్షణమే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి.శ్రీ.ధనసరి అనసూయ (సీతక్క) గారు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ.శిశు సంక్షేమ శాఖ మాత్యులు.. గారిని కలిసి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను క్లుప్తంగా వివరించడం జరిగింది.ఇట్టి విషయంపై మంత్రిగారు స్పందిస్తూ వెంటనే నరసింహారెడ్డి కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గారితో చరవాణిలో మాట్లాడుతూ తక్షణమే సమగ్ర శిక్షా ఉద్యోగస్తులకు సమ్మె కాలపు వేతనాలు మరియు నాన్ ఫైనాన్షియల్ అంశాలు అయిన నసమ్మె కాలపు జీతాన్ని వెంటనే ఇప్పించాలని,నాన్ ఫైనాన్షియల్ సంబంధించిన ప్రొసీడింగ్స్ ను ఇప్పించాలని, పేస్కేల్ ను అమలు చేయుటకు సబ్ కమిటీ యొక్క కార్యక్రమాలను ప్రారంభించుటకు తగు చర్యలు తీసుకొనుట కొరకు విజ్ఞప్తి చేస్తూ తక్షణమే ఇవ్వాలని కోరడంతో దానికి కమిషనర్ గారు సానుకూలంగా



స్పందిస్తూ అతి త్వరలో ఇస్తామని తెలియజేయడం జరిగింది.సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల తరపున చొరవ చూపి జీతాలు మరి నాన్ ఫైనాన్షియల్ అంశాలను అతి తొందరలో ఇప్పిస్తానని హామీ ఇచ్చిన మంత్రి గారికి సమగ్ర శిక్షా ఉద్యోగస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్,కోశాధికారి కుమార్ పాడ్య,సహాయ కార్యదర్శి అజ్మీర భరత్ కుమార్,సంఘ సభ్యులు గుగులోత్ దేవేందర్, జాటోత్ రవి,గుగులోత్ దేవి, భానోత్ లలిత,బానోత్ మంగదేవి,రమణి,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టి మోకుతో సెప్టిగ ఉండాలి

### బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్ రెడ్డి.

### ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా కల్లు గీత వృత్తి చేస్తున్నా ప్రతి గీత కార్మికునికి సెప్టి కిట్స్ అందించాలి

### కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్



**ములుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్నా కాటమయ్య రక్షణ కిట్స్ (సెప్టి కిట్స్) ను ప్రతి ఒక్క గీత కార్మికుడు ఉపయోగించు కోవాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. ములుగు మండలం అబ్బాపూర్ గ్రామం లోని తాటి వనం లో శనివారం రోజున మూడో విడత సెప్టి మొకుల ట్రెనింగ్ ట్రెనర్స్ తో గీత కార్మికులకు సెప్టి కిట్స్ పై అవగాహనా ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడు తూ ప్రమాద మైన వృత్తి కల్లు గీత వృత్తి అని అన్నారు.. ప్రమాద నివారణకు ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కిట్స్ ను గీత కార్మికులు ఉపయోగించుకోవాలని అన్నారు.కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ వృత్తి చేస్తున్నా ప్రతి గీత కార్మికునికి ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా అందరికి ఇవ్వాలని అన్నారు..ఈ కార్యక్రమం లో ట్రెనర్స్ బుర్ర శ్రీనివాస్ గౌడ్. పులి రమేష్ గౌడ్.రంగు సత్యనారాయణగౌడ్ లతో పాటు అరెల్లి రవిగౌడ్. మొట పోతుల రఘు పతి గౌడ్. కక్కెర్ల సమ్మయ్య గౌడ్ ఉయ్యాల మొగిలి గౌడ్ తాళ్లపల్లి శంకరయ్య గౌడ్ అరెల్లి సదానందం గౌడ్ ఫో ఉయ్యాల మధుకర్ గౌడ్ మోటపోతుల శ్రీనివాస్ గౌడ్. మోటపోతుల వెంకటేష్ గౌడ్. మోలుగురి మొగిలి అనిల్ తో పాటు 25 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అటుక్కెకించారు.?

### బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు సొల్లేటిగణేష్ చారి ..

### ప్రజా పాలనంటూ ప్రజలను పూర్తిగా మోసం చేసిన ప్రభుత్వం...

### ప్రభుత్వానికి ప్రజలు తొందర్లో బుద్ధి చెప్పుతారు..

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త** ప్రజా పాలనా..దగా పాలనా అంటూ ప్రభుత్వం పై మండి పడ్డారు బీఎస్పీ మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి.ప్రభుత్వ మోసపూరిత విధానాల పై పత్రిక ప్రకటనలో ప్రశ్నించారు.మోసపూరిత వాగ్దానాలతో గద్దెక్కిన ప్రభుత్వాన్నికి ప్రజలు బుద్ధి చెప్పుతారన్నారు.తుపాకి రాముడు మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారని ప్రకటనలో ప్రజలకు గుర్తు చేసారు.ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు ఎప్పుడో అటుక్కెకాయన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా సంపూర్ణ అమలుకు నోచుకోలేదన్నారు.ప్రతి పక్ష పార్టీలు



ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిల దీయడంలో విఫల మయ్యా యన్నారు. ప్రజలను మోసం చేయడంలో బిఆర్ఎస్,కాంగ్రెస్ రెండు దొందూ దొందే అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పుతారని ప్రకటనలో పేర్కొ న్నారు. స్థానిక పోరులో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బహుజన రాజ్యం కోసం అందరం ఏకం కావాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.స్థానిక పోరులో బీఎస్పీ ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.నిరంతరం ప్రజలకు బీఎస్పీ పార్టీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# ములుగు వార్త

## 9న బీసీ మేధావుల చర్చావేదిక

### సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు

### బీసీ రిజర్వేషన్స్కు చట్టబద్ధత కల్పించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం తోటకూరి శ్రీకాంత్ గౌడ్

**ములుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పించడంతో పాటు వాటికి చట్టబద్ధత కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తోటకూరి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. బీసీల జనాభా దమాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఈనెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు లక్ష్మి కపుల్ అశోక హోట ల్ లో బీసీ మేధావుల చర్చా వేదికను నిర్వ హించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభసభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హాజరవుతారని తెలిపారు.



## ఢిల్లీ పీఠం బిజెపి కైవసం

### వెంకటాపురం మండల బిజెపి శ్రేణుల సంబరాలు..



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో ఘనవిజయం సాధించడం పట్ల వెంకటాపురం మండలం లోని బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.26 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకున్నదని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు రామెళ్ల రాజశేఖర్ తెలిపారు. బీజేపీ పార్టీని అఖండ మెజారిటీ గెలిపించినందుకు ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలియ జేసారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలోనే దేశాభివృద్ధి సాధ్యం అన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండటం తో బహిరంగ సంబరాలకు దూరం అయ్యామని అన్నారు. మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్ స్వీట్లు పంచారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్, మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అంకాల దుర్గ, యువ మోర్చా నోముల శ్రీ కిషన్ కిసాన్ మోర్చా తోట సతీష్, గిరిజన మోర్చా కుంజ నరేందర్, మండల ఉపాధ్యక్షుడు చిట్టెం ఈశ్వర్ దళిత మోర్చా అధ్యక్షులు కోగిల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యావత్ యువత అన్ని క్రీడలలో రాణించాలి

### చరవాణి,మత్తుకు బానిసలు కాకుండా యువత ఉండాలి.

### 45యేండ్ల పైబడినవారు బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో పాల్గొనడం అభినందనీయం.

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దానసరి సూర్య.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల కేంద్రంలోని దుంపెల్లిగూడెం రహదారి పక్కన మెరిట్ స్కూల్ గ్రౌండ్ నందు అరుణోదయ యూత్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క తనయుడు,యువ నాయకులు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య విచ్చేసి బాల్ బ్యాడ్మింటన్ కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేసిన అనంతరం క్రీడాకారులను అభినందిస్తూ కరచాలనం అందించారు.ఈ సందర్భముగా సూర్య మాట్లాడుతూ అంతరించిపోతున్న బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కొత్తపల్లి ప్రసాద్ రావు కి అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. అలాగే నేటి యువత క్రీడలను మరిచి చరవాణిలో మునిగి తేలుతున్నారు అని, అందులో బాల్ బ్యాడ్మింటన్ అంతరించిపోతున్న క్రీడ అని, నేటి తరం యువతకు బాల్ బ్యాడ్మింటన్ క్రీడ గురించి కూడా తెలియదని కానీ, అరుణోదయ యూత్ వారు 45 యేండ్ల పైబడిన వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో టోర్నమెంట్ పెట్టడం, టోర్నమెంట్ విజయవంతం చేయడం అసాధారణం అని, అయిన ఎంతగానో శ్రమించి నేడు టోర్నమెంట్ విజయవంతం చేయడం ఆనందంగా ఉందని, నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన 45 యేండ్ల పైబడిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని అన్నారు. అలాగే నేటి యువత కూడా క్రీడల్లో పాల్గొని, క్రీడా రంగంలో రాణించాలని, యువతకు నేను ఎప్పుడు అండగా ఉంటానని, యువత క్రీడలకు తగిన ప్రోత్సాహకరం కూడా అందిస్తా అని




అన్నారు. క్రీడల వల్ల శారీరకంగా,మానసికంగా చాలా ధృడంగా ఉంటారని అన్నారు. ఇకనైనా నేటి యువత అందరూ క్రీడల్లో పాల్గొని మన గ్రామానికి, మండలానికి, జిల్లాకు మంచి పేరును తీసుకురావాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, గోవిందరావుపేట మండల అరుణోదయ యూత్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# మేడారానికి బస్సు ప్రయణం

**మహిళలకు ఉచితం!!**

**హన్మకొండ డిపో నుంచి రోజుకు 6 ట్రిప్పులు**
**100 బస్సులను నడపు తామ ని ఆర్ ఎం వెల్లడి**
**మహిళలు సుఖంగా మేడారం వెళ్లిరావచ్చును,**
**నేడు మేడానికి ఉచిత బస్సులు ప్రారంభం,**
**మంత్రిసీతక్క కృషితోనె భక్తు లకు సౌకర్యాలు..**



**తాడ్వాయి ప్రభాతవార్త (ఫిబ్రవరి08)** మినిమేడారం జాతరకు వెల్లె మహిళలకు ఉచిత బస్సుప్రయణంను ప్రభుత్వంకల్పించింది. ఏడాదికింద జరిగిన మహజాతరకు మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కల్పించింది. అదేతరహలో అనంతరం ఫిబ్రవరిలో జరిగే మినిజాతరకు కూడపేదల కోసం మంత్రిసీతక్క సి,,ఎం దృష్టికి తీసుకెల్లి మహిళలు దూరప్రాంతాల నుంచిమేడారికి రావాలంటె ఇబ్బందితో కూడుకుని ఉంటుంది. కాబట్టిమేడారం వెల్లెమహిళ భక్తులు మూటముల్లె, పిల్లాపాపలతో ఉంటారు. కాబట్టిఉచిత ప్రయాణాన్ని సమకూర్చినారు. ఈవిషయం ఉమ్మడివరంగల్ జిల్లాలోనె కాకుండా తెలంగాణా రాష్ట్రంలో ఎక్కడినుంచి అయినా ఆర్టీసి బస్సులో ఉచితంగా సుఖంగా ప్రయణించి, దేవతలను మనసార, తనివితీర దర్సనం చేసుకును నిలువెత్తు బంగారాన్ని మొక్కుబడులు సమర్పించుకోవచ్చును అని మంత్రిసీతక్క తెలిపారు. ఇప్పటికె సమయం అతీతమైంది నాలుగురోజులు మాత్రమె మినిజాతర మిగిలింది. హన్మకొండ 2 డిపోనుంచి నేడు శనివారం బస్సు సర్వీసులను మేడారానికి ప్రారంభించినట్లు వరంగల్ ఆర్ ఎం విలెకర్లకు తెలిపారు. నేటి నుంచి హన్మకొండడిపో నుంచిమేడానికి రోజుకు ఆరు టిప్పులు బస్సుసర్వీసులు నడుపుతున్నట్లు తెలిపారు 100 బస్సులు నడుపుతున్నారు. వన్మకొండనుంచి తాడ్వాయి మీదుగా మేడారానికు బస్సులు ఎల్లవేళల నడువనున్నాయి. భక్తులు ప్రవేటు వాహనాలలో వెల్లిప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని సీతక్కసూచించారు. రేపటినుంచి ఫిబ్రవరి 16 దాక బస్సుసౌకర్యం ఉంది. బస్సులు గద్దెలవరకు వెల్లుతాయి. దర్సనంచేసుకుని, మళ్లీ అక్కడనే బస్సులు ఎక్కిస్వగ్రామాలకు చేరుకోవచ్చును. మనిజాతరకు బస్సు ఉచితం హర్షమే!!

మినిజాతరకు ఉచితబస్సును ప్రభుత్వం కల్పించడం హర్సించ తగినవిషయమె అంటున్నారు. లక్షలాది మంది సందర్సించె పుణ్యక్షేత్రం లో జరిగే జాతరకు ఉచితబస్సులు కల్పించడం అభినందనీయం అంటున్నారు. అన్నిజిల్లాల నుంచి ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. రాష్తం నలుమూలల నుంచి బస్సుప్రయణం దోహద పడుతుంది .లక్షలాది మందిభక్తులకు వెసులుబాటు కలుగుతుంది.



# విద్యార్థులకు టై, బెల్ట్, షూస్, ఎగ్జామ్ కిట్స్ పంపిణీ..

*ఏటూరునాగారం రూరల్, జనవరి 08, ప్రభాత వార్త :*




మన జిల్లా మన హీరో మన కోసం అనే నినాదంతో తన సొంత జిల్లా లో తన వంతు తన ఊరికి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని తపన తో ముందుకొచ్చిన ఏటూరు నాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన యువ హీరో సంజోష్ తన సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం రామన్న గూడెం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న 150 విద్యార్థులకు టై,బెల్ట్,షూస్, నోట్ బుక్స్, ప్యాడ్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న 96 మంది పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ అందజేశారు. రామన్నగూడెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ నేషనల్ సైన్స్ఫైర్ కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులకు 10 వేల చొప్పున ఇద్దరికీ నగదు అందజేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి వారితో కలసి హీరో సంజోష్ భోజనం చేశారు. సంజోష్ మాట్లాడుతూ, తను ఎంతో కష్టపడి సినీ రంగంలోకి వెళ్లి హీరో అయ్యానని బేవర్స్ సినిమా ద్వారా అరంగ్రేటం చేశానని, ప్రస్తుతం సోదర సినిమా త్వరలో రిలీజ్ అవుతుందని తన సొంత జిల్లా ములుగు కు తన వంతు తన సంజోష్ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించాలనే సంకల్పంతో తన వంతు విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్, షూస్, నోట్ బుక్స్, ప్యాడ్ పెన్సిల్స్ పంపిణీ చేసినట్లు యువ హీరో సంజోష్ తెలిపారు. బీద విద్యార్థులకు తన సంజోష్ ఫౌండేషన్ ద్వారా ఎప్పటికీ అండగా ఉంటానని ఆయన తెలిపారు. తన సొంత ఖర్చులతో నలుగురు విద్యార్థులను చదివిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ కంపెనీ కో ఫౌండర్ ఉపేంద్ర రాజ్ పల్లి, రామన్నగూడెం ప్రధాన ఉపాధ్యాయులు కొయ్యడ మల్లయ్య, కోడి వెంకటేశ్వర్లు, సయ్యద్ సర్వర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధంశెట్టి జయలక్ష్మీ కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మైల జయరామ్ రెడ్డి.



**మంగపేట ఫిబ్రవరి8, ప్రభాత వార్త** శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ అదేశానూసారం మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం మాతృమూర్తి జయలక్ష్మి సంవత్సరికం కార్యక్రమనికి హాజరై పూలమాల వేసి నివాళ్లు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా కార్యదర్శి మసిరెడ్డి వెంకట్ రెడ్డి, తుడి భగవాన్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చదా మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుల్లా,మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్,గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుసేన్, మండల సీనియర్ నాయకులు పచ్చ శేషగిరి రావ్, మండవ రామకృష్ణ, పైగిడిపల్లి వెంకటేశ్వర్లు,గంగినేని శేషగిరి, పల్లె శోభన్ పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మార్క సతీష్.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ ఢిల్లీ అఖండ విజయం ను పురస్కరించుకొని బిజెపి మండల అధ్యక్షుడు మార్కా సతీష్ ఆధ్వర్యంలో 163 వ జాతీయ రహదారి పసర చౌరస్తాలో జాతీయ రహదారిపై బాణాసంచను పేల్చి మిఠాయిలు పంచుతూ విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మార్క సతీష్ మాట్లాడుతూ, తెలంగాణలో కూడా రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజాపా సత్తాను చాటడానికి కార్యకర్తలు భాజపా శ్రేణులు సిద్ధంగా ఉండాలని బిజెపి అనుసరిస్తున్న మధ్యతరగతి పేద సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడడమే కాకుండా ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన నరేంద్రుని నాయకత్వంలో మరిన్ని విజయాలు వచ్చేలా మనమంతా కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా విజయకేతనం ఎగురవేయబోతున్నామని అన్నారు.కాంగ్రెస్కు ఢిల్లీలో వరుసగా మూడుసార్లు సున్నా విజయాలతో హ్యాట్రిక్నమోదు చేశారని దేశంలో కాంగ్రెస్ వ్యతిరేక పవనాలు బలపడ్డాయి అని అన్నారు. సీనియర్ నాయకులు తక్కళ్ళపల్లి దేవేందర్ రావు , జాడి వెంకట్ , ఏనుగు రవిందర్ రెడ్డి , కొత్త సుధాకర్ రెడ్డి , కొమురు పాలెం ధర్మారావు , నిడుమోలు పాండు, దుగ్గినేని భాను, మేరుగు సత్య నారాయణ, వలుపదాసు రవిశంకర్ , ఏదునూరి రమేష్, మధుసూదన్ రెడ్డి , మంజ్యా నాయక్ , మురళి , తిరుమల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు






# ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం:*



తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలోశనివారం ఎటూర్ నాగారం పల్లె దావకానలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో యై ఆర్ జి కేర్ సంస్థ లింక్ వర్కర్ కిషన్ మరియు ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు మాట్లాడు ఎయిడ్స్ నాలుగు మార్గాల ద్వారానే వస్తుంది అని చెప్పడం జరిగింది 1) సురక్షితం కాని లైంగిక సంబంధాల వల్ల 2) కలుషితమైన సూదులు ఇంజక్షన్ల ద్వారా 3) పరీక్షించని రక్త మార్పిడి ద్వారా 4) హెచ్ఐవి గర్భిణీ స్త్రీ నుండి పుట్టబోయే బిడ్డకి ఈ నాలుగు మార్గాల ద్వారానే వస్తుంది అని వివరించి చెప్పారు ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని చెప్పారు ఐ సి టి సి కేంద్రంలో హెచ్ఐవి పరీక్ష చేస్తారని హెచ్ఐవి పేషెంట్ పై వివక్షత చూపకూడదు వారిని ప్రేమతో ఆదరిద్దాం అని అన్నారు హెచ్ఐవి కి ఏ ఆర్ టీ అనే మందులు జీవితకాలం పెంపొందించుకోవడానికి ఉన్నాయి అని అన్నారు ఈరోజు ఈ 30 మంది పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు గీత , సుగుణవతి , ఆశా వర్కర్స్ కాలిక ,సరిత, అరుణ పాల్గొన్నారు

# మానవత్వం చాటిన కానిస్టేబుల్ అజయ్ అభినందించిన ఎస్ఐ


*ప్రభాతవార్త ఏటూర్ నాగారం :*




ముకునూర్ (తుపాకులగూడెం) కు చెందిన మహిళ అనారోగ్యం తో ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కొరకు రాగా వైద్యులు పరీక్ష లు నిర్వహించి రక్తం చాలా తక్కువగా ఉంది అని అత్యవసరంగా రక్తం ఎక్కించుకోవాలని సూచించడంతో విషయం తెలుసుకున్న ఏటూరునాగారం పోలీస్ కానిస్టేబుల్ అజయ్ వెంటనే స్పందించి తి పాజిటివ్ రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు .ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం చేసిన అజయ్ కానిస్టేబుల్ ను ఏటూరునాగారం శీ। తాజోద్దిన్ అభినందించారు

# రోడ్డు వెడల్పులేక అవస్తలు,,!!

*తాడ్వాయి ప్రభాతవార్త(08 ఫిబ్రవరి)*



అభివృద్ధి పనులకు అడ్డు పడుతున్నారనె ఆరోపనలు వస్తున్నాయి. ఇమ్మడిగూడెం నుంచి తాడ్వాయి దాక డబుల్ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి చేస్తుండగా పనులను అడ్డుకున్నారు. తొలగించే ప్రతీచెట్టుకు కలపి కోటిన్నర రూపాయలు చెల్లించి నట్లయితేనె పనులుచేయాలని ఆ రల్టిమేటం వేశారు. పనులు ప్రభుత్వానివి తనకెందుకు ఇబ్బందులని కాంట్రాక్టర్ పనులు నిలిపివేసి వెల్లిపోయరు. మూడేండ్లు దాటింది. ఇప్పటిదాక రోడ్డుకు దక్షతలేకుండా పోయింది. రోడ్డుఇరుకుగా ఉండటంతో వాహనాలు ఎదురెదురుగా వస్తె ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబందిశాఖ అధికారులు ఈవిషయాన్ని పదె పదే జిల్లాఅధికారుల దృష్టికి కూడతీసుకెల్లారు. అయినా చూద్దాంలే అనెవిధంగా కాలయాపన చేశారు. ఇప్పుడు మేడారం మినిజాతరకు ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం ఏరియా నుంచి రాత్రింబవళ్లు వేలాదిగా వహనాలు వస్తున్నాయి. ప్రమాదాలు జరిగేఅవకాశం నెలకొంది.

## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పిన్నింటి కావ్యశ్రీరెడ్డి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

తెలంగాణ మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పిన్నింటి కావ్య శ్రీరెడ్డి ని నియమిస్తూ తెలంగాణ మహిళా కాంగ్రెస్‌రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు



చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా సహకరించిన స్టేట్ కోఆర్డినేటర్ నీలంపద్మ, జనగామ జిల్లా మహిళ అధ్యక్షురాలు బడికే ఇందిరలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మహిళా కార్యదర్శి బాధ్యత తీసుకున్న సందర్భంగా జనగామ నియెజకవర్గ ఇన్‌చార్జి, జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలినట్లు తెలిపారు.

## రామస్వామి సార్ జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో పండ్లుపంపిణీ

**జనగామ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలోని గిర్నిగడ్డలోగల ఆంధ్ర భాషాభివర్ధిని హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు రామస్వామి సార్ జ్ఞాపకార్థం జనగామ ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి, ఎక్స్ఎమ్మెల్యే బనుక నరేష్ శనివారం సుశీలమ్మ అనాథ



వృద్ధాశ్రమంలో, వర్ధన్ ఆశ్రమంలో, రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు మంతెన మణికుమార్, సలహా దారుడు వంగభీంరాజ్ మాట్లాడుతూ కీ.శే. రామస్వామి సార్ జ్ఞాపకార్థం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన నరేష్‌కు అమ్మ ఫౌండేషన్ టీం తరుపున ధన్యవాదాలు తెలియచేశారు. సమాజంలో మనలా జీవిస్తున్న నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాథలకు, అభాగ్యులకు అండగా యువత ప్రజలు ఏదైనా సందర్భంలో పుట్టినరోజు, పెళ్లిరోజు, జ్ఞాపకార్థం సందర్భంగా అన్నదానం చేసి భారతదేశంలో ఆకలిచావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రజలు, యువత భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

## బడ్జెట్ కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం

**కేసముద్రం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు కూడా చేయకపోవడం అన్యాయమని ఎంసిపిఐయు, ఏఐసిటియుల ఆధ్వర్యంలో శనివారం కేసముద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈమేరకు స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులో కేంద్రం తెలంగాణ పట్ల వివక్ష పూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. విభజన హామీల మేరకు బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు నిధులు కేటాయించకపోవడం విచారకర మన్నారు. ఈ బడ్జెట్ వల్ల సామాన్యులపై పరోక్ష పన్నుల భారం పడింద న్నారు. కార్మికవర్గాలను కూడా ఈ బడ్జెట్‌లో విస్మరించారని, ఉపాధిహామీ పథకానికి అదనంగా నిధులు పెంచలేదని ఆరోపించారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపిలు సరైన బడ్జెట్ కేటాయింపులకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. లేనితీరుకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రమ్మోహనచారి, రమేష్, వీరస్వామి, రాజు, వెంకన్న, లక్ష్మణ్, యాకయ్య, వీరన్న పాల్గొన్నారు.

## స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డపై బీజేపీ విజయోత్సవ సంబరాలు

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

ఢిల్లీలో బీజేపీ ఘనవిజయం సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డపై నియోజకవర్గ బీజేపీ నాయకులు ఘనంగా విజయోత్సవ సంబరాలను శనివారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణ



గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలకు ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ యొక్క నిబద్ధత, పట్టుదలను, భారతీయ జనతా పార్టీ సేవలను గుర్తించి ఓటరు మహాశయులు ఈ యొక్క తీర్పును ఇచ్చినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా కార్యదర్శి గట్టుకృష్ణ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లాఅధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎస్సీమోర్చా జిల్లాఅధ్యక్షులు రడపాక ప్రదీప్, మండలప్రధాన కార్యదర్శులు బూర్లవిష్ణు, గోనెల శ్రీనివాస్, బిజెవైయం మండలఅధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, బూత్‌అధ్యక్షులు శ్రీధర్, రావుల రమేష్, శివకృష్ణ, కుమ్మం సతీష్ బిజెవైయం రాష్ట్ర నాయకులు కొలనుపాక శరత్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నాగేందర్, జిల్లా నాయకులు వద్దుల తిరుపతి, కుమార్, రేవంత్, చందు,భాజపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకే స్ఫూర్తి కార్యక్రమం

**ఖానాపురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

నేటి రోజుల్లో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలను పోటీ తత్వాలను



పలు రకాల ఒత్తిడిలను అదిగమించేందుకే కలెక్టర్ సత్యశారద ఆలోచన మేరకే స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డీఆర్‌డీవో కౌసల్యదేవి, జడ్పీసీఈవో రాంరెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని పాఠశాలల్లో వసతి గృహాల్లో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు సమయస్ఫూర్తి, ఒత్తిళ్లను జయించి సామార్థ్యాలను పెంపొందించుకోవడానికి స్ఫూర్తి కార్య క్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూ హెచ్‌వో ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనుటకు రూపొందించిన అంశాలను రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్ఫూర్తి కార్యక్రమంపై విద్యార్థులకు వివ రిస్తున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు రిటైర్ ఉపాధ్యాయులు, జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులు ఎన్నుకునే నైపుణ్యాలపై విద్యార్థులకు వివరించి వారిలో ఆత్మస్థయిర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు ప్రిన్సిపాల్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు

**నర్సంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

డిల్లీ ఫలితాలలో బిజెపి పార్టీ అత్యధిక స్థానాలలో ముందంజలో ఉండి ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్భంగా బిజెపి శ్రేణులు పట్టణంలోని వరంగల్ రోడ్డు చౌరస్తాలో శనివారం సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్య విజయమని దీంతో ఢిల్లీ భవిష్యత్తు మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీతోనే మేమంతా అని చాటిన డిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డెపల్లి నరసింహ రాములు, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల రామచందర్, సీనియర్ నాయకులు రవీందర్‌సింగ్, కోమల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, బిజెవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్‌గౌడ్, బిజెపి పట్టణ నాయకులు ఠాకూర్ శింజన్‌సింగ్, ఠాకూర్ విజయ్‌సింగ్, పొనుగోటి రవీంద్రచారి, ముత్యం శ్రీనివాస్, మల్లాజి నరేందర్, మల్యాల సాంబమూర్తి, కందగట్ల నాగరాజు, మురహరి విజయ్, బిజెవైఎం జిల్లా నాయకులు అచ్చ దయాకర్, శ్రీనివాస్, తప్పెట సతీష్, చిలువేరు అన్వేష్, బానోతు రాజేందర్, గట్ల సాయి, తోట నిశాంత్, రాకేష్, అశోక్, సామల ప్రవీణ్‌కుమార్, పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

చెన్నారావుపేట మండల కేంద్రంలో బిజెపి శ్రేణుల శనివారం విజయవాడ వేడుకలు నిర్వహించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షులు దామెరుప్పుల రాజశేఖర్ బాణా సంచా పేల్చి, స్వీట్లు పంచి నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, మామిడాల రమేష్, బ్రహ్మాచారి, బూత్ అధ్యక్షులు ఎదురబోయిన రవీంద్రనాథ్, దామెరుప్పుల శ్రీను, కోరె రాకేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల్లో నేడు జరిగిన ఎన్నికల ఫలితాల్లో అఖండ మెజార్టీతో గెలిచిన భారతీయ జనతా పార్టీ కేజ్రీవాల్ సర్కార్ను ఓడించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ నల్లబెల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ శ్రేణులు విజయ్ నినాదాలు చేస్తూ బాణాసంచా పేల్చి మిఠాయి పంపిణి చేపట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి

**దుగ్గొండి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని డిఎంఅండ్‌హెచ్‌వో సాంబశివరావు అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఫార్మసిస్టు గది, ప్రసవాల గది, ఓపి రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాది నిరోదక టీకాలు చిన్నపిల్లలకు పడేవిధంగా చేయాలన్నారు. టీబీ, మలేరియా, క్యాన్సర్ వ్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సక్రమిత, అసంక్రమిత వ్యాదుల నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో డా.మోహన్‌సింగ్, ప్రాథమిక వైద్యాధికారి రాకేష్, అనిల్‌కుమార్, హెచ్‌ఈవో సాంబయ్య, ఫార్మసిస్టు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రొ. మూల వెంకట్ రెడ్డి స్మారక వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

క్రీ. శే.. ప్రొ. మూల వెంకట్ రెడ్డి స్మారక వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ను స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి శనివారం



ఆవిష్కరించారు. ఈ నెల 15,16 తేదీల్లో హనుమకొండ జె.ఎన్.ఎస్ మైదానంలోజరిగే ఈ వాలీబాల్ పోటీల్లో మొదటి నాలుగు ఉత్తమ జట్లకు చెందిన విజేతలకు జ్ఞాపికతో పాటు 20వేలు, 15 వేలు, 10వేలు, 5వేలు చొప్పున నగదు పురస్కారాలు అందజేయబడుతాయని. యువత పెద్ద సంఖ్యలో హాజరై ఈ వాలీబాల్ టోర్నమెంట్ను విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగయ్య,బొబ్బిలి వెంకట్ రెడ్డి, బొబ్బిలి లింగారెడ్డి, సుధాకర్,సారంగపాణి,ద్రోణచారి,శేఖర్ గౌడ్, సుధాకర్ రాజు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో నిర్మాణాల అనుమతుల కోసం పరిశీలన.....

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా పరిధిలోని హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో నిర్మాణాల అనుమతుల మంజూరు కోసం దరఖాస్తులు సమర్పించిన నేపథ్యం లో



కమిషనర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. భవన నిర్మాణ అనుమతుల కోసం హన్మకొండ పరిధి లో హంటర్ రోడ్, కాకతీయ యునివర్సిటీ సమీపం లోగల శ్రీ సాయినగర్ కాలనీ వరంగల్ పరిధి మెట్ల బావి ఆరేపల్లి ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరవాసులు భవన నిర్మాణాలు చేపట్టడానికి టిజీబిపాస్ ద్వారా అనుమతుల జారీ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వారు నమోదు చేసిన వివరాలు సరి పోల్చుకొని వాస్తవ సమాచారం నమోదు జరిగిందో లేదో తెలుసుకొని చట్టం లో పేర్కొన్న నిబంధనల మేరకు నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తే, బడా భవన నిర్మాణాలకు అక్యుపెన్స్ సర్టిఫికెట్ తో పాటు నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడెకర్, ఏసీపీ రజిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మి సస్పెండ్

*ఫిబ్రవరి 8, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

వరంగల్ జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ అదే కార్యాలయంలో పని చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. శోభన్ కుమార్ కు డిటిఓ వరంగల్ గా పూర్తి ఆదనపు బాధ్యతలు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిను ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వానికి సరెండర్ చేయగా, ప్రభుత్వం లక్ష్మీ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ రాష్ట్ర రవాణా కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం

### సంబరాలు చేసుకున్న ఎల్కతుర్తి మండల బిజెపి శ్రేణులు....

*ప్రభాత వార్త ఎల్కాతుర్తీ*

మండల కేంద్రం చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ గారి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకున్నా నేతలు... ఈరోజు వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన



సందర్భంగా ఈరోజు ఏల్కతుర్తి మండల కేంద్రంలోని చౌరస్తాలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా ఏల్కతుర్తీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ గారు మాట్లాడుతు ఢిల్లీ ఫలితాలు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పై ప్రజల విశ్వాసానికి నిదర్శనం అని, మోదీ గారి లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకం అని, ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడం శుభపరిణామం అని డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని బీజేపీ హామీలను ప్రజలు నమ్మి బిజెపికి 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ లో పగ్గాలు అప్పచెప్పరు అని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం అని,ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డు ఇచ్చి వారి స్థాయిని తెలియజేశారు అని అన్నారు. ఈ సందర్భంగా ఈ గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ అభినందనలు తెలియాజెస్తున్నము అని అన్నారు.ఈ సంబరాలలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో ముదిరాజ్ మహిళలు అంగరంగ వైభవంగా బోనాల పండుగ నిర్వహించారు. శనివారం రోజున ముల్కనూర్ ముదిరాజ్ సంఘం పెద్దమనుషుల ఆధ్వర్యంలో ఏర్పాటు



చేయగా గత రెండు రోజుల గా పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరుగుతుండడంతో మూడవరోజు బోనాల పండుగ ముదిరాజ్ మహిళలు డప్పు చప్పులతో కళాబృంద డాన్సుతో బోనాలను ప్రతి ముదిరాజ్ గృహం నుండి ప్రతి మహిళ పెద్దమ్మ తల్లికి తమ కుటుంబాలను చల్లగా చూడాలంటూ బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ పెద్ద మనుషులు యువకులు మహిళలు పిల్లలు యువతులు ఆనంద ఉత్సాహాలతో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహణ కట్టుదిట్టంగా అవాంఛనీయ సంఘాలు జరగకుండా పోలీస్ బందోబస్తు ముల్కనూర్ ఎస్సై సాయిబాబా ఏర్పాటు చేశారు.



# వరంగల్ వార్త

## ఢిల్లీ గెలుపుపై బీజేపీ సంబరాలు

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో ఢిల్లీ గెలుపు పై బిజెపి కార్యకర్తలు సంబరాలు జరిపారు. శనివారం రోజున అంబేద్కర్ చౌరస్తా



వద్ద మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీనివాస ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు ఢిల్లీలో ఢిల్లీ పీఠం కైవసం చేసుకోవడంతో బారాసంచి పేల్చి సంబరాలు అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్ సిద్ధమల్ల రమేష్ మండల బిజెపి మాజీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, ఊస కోయిల కిషన్, దొంగల వేణు,శనిగరం ఐలయ్య, అలుగు భాస్కర్, సదానందం, బిక్షపతి ,దొంగల రాణా ప్రతాప్, బుజ్జపురి పృద్వి తదితరులు పాల్గొన్నారు

## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

*గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మహబూబాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రమీలారావు వైద్యులకు సూచించారు. మండలంలోని తీగలవేణి పిహెచ్సిని శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని లేబర్రూం, ఐఎల్ఆర్లను పరిశీలించారు. అన్నిరకాల జాతీయ వైద్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈమేరకు వైద్యాధికారి రాంబాబుకు పలు సూచనలు జారీ చేసారు. డిప్యూటిడిఎంహెచ్ఓ వెంట హెచ్ఇ గీత పాల్గొన్నారు.

## పంట క్షేత్రాల పరిశీలన

*కేసముద్రం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

మండలంలోని కలవల గ్రామంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తన వ్యవసాయభూముల్లో నేచురల్ ఫార్మింగ్ విధానంలో సాగు చేస్తున్న పంటలను జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల, ఎడిఎ శ్రీనివాసరావులు శుక్రవారం సందర్శించారు. సంజీవరెడ్డి తనకున్న 11 ఎకరాల్లో 22 రకాల పంటలను, ఆరుతడి పంటగా వరిని సాగు చేస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సేంద్రీయ సాగు ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని సూచించారు. ఈ విధంగా సాగు చేసిన ఉత్పత్తులకు దేశీయ మార్కెట్లలో ఎక్కువ డిమాండ్ ఉందని, రసాయన సాగు పద్ధతులను తగ్గించి సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. అనంతరం డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకన్నతో పాటు సాంకేతిక వ్యవసాయాధికారులు రాజు, ఎపాల్గొన్నారు.



జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## సజావుగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు..

### - 39మంది విద్యార్థుల గైర్హాజర్

### - 599మంది విద్యార్థుల హాజరు

**జనగామ టౌన్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త) :**

జనగామ జిల్లాలో ఆరవరోజు శనివారం ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా జరిగాయి. ఈసందర్భంగా జరిగిన పరీక్షలో మొదటి, రెండవ సెషన్‌లలో భాగంగా మొత్తం 39మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా శనివారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 336విద్యార్థులకు గాను 26మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, పరీక్షలకు 310మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 289మంది విద్యార్థులకు గాను 13మంది విద్యార్థులు గైరాజరు కాగా, 276మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండు సెషన్‌లలో కలిపి 625మంది విద్యార్థులకు గాను 39మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 599మందివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను (డీఐఈవో) జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.జితేందర్‌రెడ్డి జిల్లా పరీక్ష నియంత్రణ అధికారులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్, జనగామ, నర్మెటలోని ప్రాక్టికల్ సెంటర్ సందర్శించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్ ప్రాక్టికల్ సెంటర్స్‌ని ఆకస్మిక తనిఖీలు చేశారు.

## కన్నుల పండువగా శ్రీమహాదేవస్వామి కళ్యాణమహోత్సవం

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

రఘునాథపల్లి మండలకేంద్రంలోని శ్రీ మహాదేవస్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం శ్రీమహాదేవ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ అత్యంత వైభవంగా జరిగింది. ఆలయకమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా-రేణుక దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామివారి



కళ్యాణ మహోత్సవానికి టీటీడీ వేదపండితులు దేవగిరి సంతోష్ శర్మ, దేవగిరి, శ్యామ్ శర్మ, పిండిప్రోలు శ్రీనివాస శర్మ వేదమంత్రోచ్చారణలతో అంగరంగా వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మహాశివుడికి ప్రతీయేటా కల్యాణం నిర్వహించడం జరుగుతుంది. గణపతిపూజ, కలశాభిషేకం, హోమం, పూర్ణాహుతి కళ్యాణమహోత్సవం భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వామివారి కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈసందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త బెల్దే లక్ష్మీనారాయణ- విజయలక్ష్మీ దంపతులు అమ్మవారికి వెండి కిరీటం బహుకరణ చేశారు. కార్యక్రమంలో కూరెళ్ల వేదకుమార్ దంపతులు, వినయ్‌కుమార్ దంపతులు, బచ్చు చిరంజీవి, ఒరుగంటి శంకర్‌లింగం, గండె రవీందర్, లింగయ్య, పోకల పోషనాథం, పోకలహరిప్రసాద్, పల్లవెంకటరమణ, పల్లకృష్ణమూర్తి, బచ్చుశ్రీనివాస్, బాలరాజు, లక్ష్మయ్య, సంతోష్, సతీష్, కరుణాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర పనుల పరిశీలన

**పాలకుర్తి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

పాలకుర్తిలో త్వరలో నిర్వహించే మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏర్పాట్లను శనివారం పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి పోలీసులతో కలిసి పర్యవేక్షించారు. పోలీస్ బందోబస్తు తోపాటు ఎస్ఐ దూలం పవన్‌కుమార్, కొడకండ్ల ఎస్ఐ రాజు, ప్రొబేషనరీ ఎస్ఐ రాజేందర్, ఆలయ పర్యవేక్షకులు కొత్తపల్లి వెంకటయ్యలతో కలిసి ఏర్పాట్లపై సమాలోచనలు చేశారు. వాహనాల పార్కింగ్, జాతర పరిసరాలు, ప్రదేశాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది సోమిరెడ్డి, రాజ్ కుమార్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో బీజేపీ గెలుపుపై హర్షం

**తరిగొప్పుల, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఆప్‌పై అత్యధిక మెజార్టీతో భారతీయ జనతాపార్టీ గెలుపుపై హర్షంవ్యక్తం చేస్తూ బీజేపీ మండల



అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలఅధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు అవినీతిని ఊడ్చి పారవేసి, అభివృద్ధికై బీజేపీ ని ఎంచుకున్నారని, మోదీపాలన లో దేశం అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో రాంబ్రహ్మచారి, కొన్నే రాజు, వీరకుమార్, పెద్దబోయిన రాజు, జంగ వీరకుమార్, తలకొక్కుల శ్రీనివాస్, రాజునాయక్, వద్దూరి రాజశేఖర్, కావటి రాజు, చిలివేరు వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి విరాళాలు

**నర్మెట, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

నర్మెట మండలకేంద్రంలో నిర్మించిన దుర్గమ్మ ఆలయ అభివృద్ధి పనులను కమిటీ చైర్మన్ భూసా అంజయ్య ఆధ్వర్యంలో భక్తుల నుంచి విరాళాలు



చేపట్టారు. ఈ సందర్భంగా మార్చి 1, 2వ తేదీలలో ఉత్సవాలు నిర్వహించేందుకుగాను ఆలయ కమిటీ సన్నాహాలు చేపట్టింది. కాగా, గౌడ సంఘం రూ.25,116, బిజెపి మండలశాఖ అధ్యక్షుడు రంగు మురళి, గోపగోని స్వామి రూ.5,016 ఆలయ కమిటీకి శనివారం అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గోపగోని శ్రీధర్, ఉపాధ్యక్షుడు సుదర్శన్ బాలరాజు, శ్రీనివాస్, తిరుపరెడ్డి, యాదగిరి, బాలకృష్ణ, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ అభివృద్ధికి దాతల విరాళాలు

**నర్మెట, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

నర్మెట మండలకేంద్రంలోని కాకతీయుల కాలంనాటి అతిపురాతన శివాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. కాగా, గంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలోని ఆలయకమిటీ భక్తులతో కలిసి పునః నిర్మాణ పనులు చేపట్టారు. ఈక్రమంలో బండి గోదావరి-అంజయ్య దంపతులు 15116, బిజెపి మండలశాఖ అధ్యక్షుడు రంగు మురళి, గోపగోని స్వామి రూ.5,116. మడికొండ శేఖర్ రూ.5,116 విరాళాలను శనివారం ఆలయ కమిటీకి అందచేశారు. ఈ కార్యక్రమంలో జంగిటి అంజయ్య, బండిరాజు, రమణ, ప్రజ్ఞాపురం శ్రీధర్ , తిరుపతి, కొండ బాలయ్య, బసుక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా బెజుగం లక్ష్మీనారాయణ

**తరిగొప్పుల, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

మండల కేంద్రంలోని స్థానిక శివాలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా, రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో శనివారం మండలఅధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంగిశెట్టి



ప్రమోద్‌కుమార్ ఆదేశానుసారం మండలఎన్నికలు నిర్వహించామని, దీనిలో బెజుగం లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి, ఎన్నికల అధికారి గన్ను నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తనఎ న్నికకు సహకరించిన ఆర్యవైశ్య సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ, సంఘ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిడిగం సుధాకర్, మాశెట్టి వేణుగోపాల్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, రామినిసత్తయ్య, జిడిగం భిక్షపతి, శ్రీనివాస్ కృష్ణమూర్తి, డిడిగం కనకయ్య, బబ్బులసంపత్ కుమార్, బచ్చు శ్రీమన్నారాయణ, బుక్క శ్రీరాములు, నాగబండి రామరాజేశం, తేరాల ఉమామహేశ్వర్, ములుగు శ్రీనివాస్, బెజగం రాజేందర్, రాజు, భాస్కర్, మాశెట్టి సందీప్, గోలిసతీష్, రవితేజ, మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు

## దుస్సారవీందర్‌ను పరామర్శించిన మాజీఎమ్మెల్యే రాజయ్య

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుస్సారవీందర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే



డాక్టర్ తాటికొండ రాజయ్య గోవర్ధనగిరిలోని రవీందర్ ఇంటికివెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, వైద్యపరమైన సలహాలుఇచ్చి తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో మాజీమార్కెట్ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, గ్రామఅధ్యక్షులు సదానందం, మాజీ ప్రజాప్రతినిధులు ముప్పిడియాదగిరి, దుస్సాయాదగిరి, ఒడలస్వామి, ముసిపట్ల ఐలయ్య, చిలువేరు వెంకన్న, ఆమనగంటి రామ్ శంకర్, కిష్టయ్య, శ్రీను, శ్రీనివాస్, ముక్క పరుష రాములు, దుబ్బాక హరీష్ గౌడ్, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం వివక్షతకు నిదర్శనం

### -ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ

నర్సంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం వివక్షతకు నిదర్శనం అని శ్రామిక,సామాజిక తరగతులను విస్మరించిన కేంద్ర బడ్జెట్ను సవరించాలని, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ డిమాండ్ చేశారు. శనివారం ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను నర్సంపేటలోని



మల్లంపల్లి రోడ్లో దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి పెట్టుబడిదారులకు కార్పోరేట్ శక్తులకు సబ్సిడీలు రాయితీలు రుణమాఫీలు చేస్తూ ఉత్పత్తి శక్తులైన పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపే విధంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం ఆందోళనకరమన్నారు. గతంలో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకానికి రైతుల ఎరువుల సబ్సిడీకి భారీగా కోత విధించాలని జాతీయ ఆహార భద్రతకు కనీస నిధులు లేవని అలాగే మన రాష్ట్రానికి ప్రత్యేకంగా ఎలాంటి అభివృద్ధి నిధులు కేటాయించలేదని కేవలం బిజెపి ప్రభుత్వ అనుకూల స్వార్ధ స్వప్రయోజనాల కోసం మాత్రమే బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయని ఉద్యోగ ఉపాధి కల్పనకు ఎలాంటి ప్రణాళిక లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళా స్త్రీ సంక్షేమం కోసం గతం కంటే నిధులు తగ్గించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా తక్షణమే దేశ ప్రజల ప్రయోజనాలను రాష్ట్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్లు సంరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు కుక్కల యాకయ్య, మోటం సురేష్, బండారి మల్లేష్, ఎండి.కాగా, గడ్డం స్వరూప, పుట్టపాక సునీత, మేడిద ప్రమీల, గడ్డం నిర్మాల, దుంపల్లి ప్రమీల, ఈర్ల అరుష, సతీష్, వెంకన్న కొమ్మాలు, రజిత, పుష్పా, శ్రీను, రాజు, చంద్రకళ, అచల, ప్రభాకర్, తులసి తితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో రైసుమిల్లులో సివిల్ సప్లే అధికారుల తనిఖీలు

నర్సంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

రాష్ట్ర సివిల్ సప్లే శాఖ ఆదేశానుసారం నర్సంపేట డివిజన్లో శనివారం సివిల్సప్లయ్ శాఖ అధికారులు పోలీసులతో కలిసి డివిజన్లోని పలు రైస్మిల్లులో తనిఖీలు నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా రైస్మిల్లుల యజమానులు అవకతవకలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారనే విమర్శలు వచ్చిన నేపథ్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. డివిజన్లోని పలు మండలాలతో పాటు పట్టణంలోని పలు రైస్మిల్లులలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఓఎస్డిలు ప్రభాకర్, శ్రీధర్, డిఎస్పీ శ్రీధర్రెడ్డి, సీఐలు పండరి, రాఘవేందర్, వసంతకుమార్లతో పాటు స్థానిక సిఐలు రమణమూర్తి, సాయిరమణ, ఎస్ఐలు రవికుమార్, అరుణ్లు ఉన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైస్మిల్లు యజమానులు అవకతవకలకు పాల్పడితే శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లుల నిర్మాణం చేపట్టాలని తెలిపారు.



## కమ్మపల్లిలో గుప్తనిదుల కోసం తవ్వకాలు

### -పలువురిపై కేసు నమోదు

నర్సంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలోని కమ్మపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో గ్రామశివారులోని రాయపురి కట్టయ్య ఇంటి వెనుకాల పెరడులో గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీ సహాయంతో తవ్వకాలు



చేపట్టారు. ఇట్టి విషయం పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు జెసిబి డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. తవ్వకాలతో సంబందం ఉన్న అదే గ్రామానికి చెందిన రాయపురి కట్టయ్య, వరంగల్కు చెందిన వేణు, కమ్మపల్లి గ్రామానికి చెందిన గడ్డం నరేందర్, మొండ్రాయి గ్రామానికి చెందిన గొడుగు నరేష్, కన్నెబోయిన పెద్దరాజు, దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన కసంబల నరేష్, వరంగల్ కాశిబుగ్గకు చెందిన తుమ్మ వినోద్కుమార్, హన్మకొండ కొత్తూరు జెండాకు చెందిన నాంపెల్లి రామకృష్ణ, వరంగల్కు చెందిన బిక్షపతి, శ్యామ్, మరికొంత మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇట్టి తవ్వకాలకు ఉపయోగించిన జెసిబి, ఒక కారు, మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ రమణమూర్తి తెలిపారు.

## బిజెఎస్ఎఫ్ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన కల్వకుంట్ల కవిత

నర్సంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

భారత జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్(బిజెఎస్ఎఫ్) వరంగల్ జిల్లా అధ్యక్షులు తడిగొప్పుల మల్లేష్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ని భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల



కవిత హైదరాబాద్లోని తన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం జాగృతి చేపట్టబోయే భవిష్యత్ కార్యచరణ గురించి వివరించడం జరిగింది. విద్యార్థి నాయకులు అంత్యక్రియాశీలకంగా పనిచేసినప్పుడే ప్రభుత్వాలు చాలా సక్రమంగా పనిచేస్తాయని ప్రభుత్వానికి, ప్రజలకువిద్యార్థి నాయకులు వారధిగా పనిచేయాలని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పైన పెద్ద ఎత్తున విధ్వంసం జరుగుతుందని త్వరలోనే ఒక కార్యచరణ రూపొందించుకొని దానిపైన పోరాటం చేయాల్సినటువంటి ఆవశ్యకత ఉందని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి విద్యార్థి విభాగానికి సంబంధించిన జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామంలో మిత్రుని కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన ఎండి అంకుష్ గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందారు. ఈ మేరకు అతని చిన్ననాటి స్నేహితులు అంకూస్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతు సహాయంగా శనివారం స్నేహితుడి కుటుంబానికి 25వేల రూపాయలు ఆర్ధిక సాయం అందించ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వీరేందర్, కొక్కు నరసింహస్వామి, అల్లి రవి, జూలూరి సతీష్, గుర్రం రాజనర్సయ్య, గొడిశాల వెంకటగిరి, గోలి రవీందర్, శెట్టి సదయ్య, డ్యాగల వెంక్రటామ్, నర్సయ్య, కొక్కు జంపయ్య, ఆకుల అశోక్, నావిండ్ల సుమన్, తదితరులున్నారు.






నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఎమ్మెల్యేను కలిసిన మాధవనగర్ కాలనీవాసులు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనీ వాసులు శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. కాలనీలో నెలకొన్న సమస్యలు చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఇతర సంక్షేమ



పథకాలతో పాటు పలు విషయాలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని హామి ఇచ్చినట్లు కాలనీ వాసులు పేర్కొన్నారు. సమస్యలు విని అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు తాము ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు. అలాగే వారు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్కుమార్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, గడికొప్పుల సాంబయ్య, మాసాని ప్రసంగి, కాలెపాక కుమారస్వామి, గాదె శ్రీనివాస్, ఎల్లస్వామి, రూపిక సుమన్, గాదె వెంకన్న, సదువాల రవీందర్, మంచాల అమరేష్, జల్లె బాలకృష్ణ, సొరపు సాంబరాజు, పుటికల అఖిల్, మంచాల హరీష్, టేకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సఖి సెంటర్ సెవలపై మహిళలకు అవగాహన

నల్లబెల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలోని అర్వపల్లి, దస్తగిరిపల్లి గ్రామంలో గ్రామాఖ్య మహిళా సంఘాల సభ్యులతో సఖి సెంటర్ వారు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సఖి సెంటర్ కేస్ వర్కర్లు స్వప్న, తిరుమల మాట్లాడుతూ సఖి కేంద్రం మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్దుల శాఖ సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. మహిళలకు, పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలపై ఉచితంగా 24గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని మహిళల హెల్ప్లైన్ 181కు కాల్ చేసి తమ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సునిత, సీసీ పద్మ, వీవోఏలు, మొగిళి, అనసూర్య, మహిళా సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

# పోరాటాలకు సిద్ధమవుతున్న సింగరేణి కార్మిక సంఘాలు

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*

తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కన్వీనర్ రియాజ్ అహ్మద్ కో కన్వీనర్ ఐ. కృష్ణ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు కార్మిక సంఘం ప్రాతినిత్య సంఘం ఐఎన్టియుసి పూర్తిగా విఫలం చెందాయని, తమ ఆర్థిక ప్రయోజనాల కోసమే ఆ కార్మిక సంఘాలు పనిచేస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ పార్లమెంట్ సింగరేణి ఎన్నికలలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎన్నికలు జరిగి 14 నెలలు కావల్సు తున్నప్పటికీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదని కార్మిక హక్కుల సాధన కోసం సింగరేణి వ్యాప్తంగా ప్రత్యేక పోరాటాలు అవసరమని ఆ పోరాటాలకు కార్మిక వర్గం సంసిద్ధంగా ఉండాలని కార్మికులను కోరారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు



చేయాలని, సింగరేణి కార్మికుల కోసం రెండు గుంటల భూమి సొంత ఇంటి పథకం అమలుకు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం చేశారు. తో పాటు ఇంటి నిర్మాణం కోసం 20 లక్షల వడ్డీ లేని రుణం మంజూరు చేయుటకు వెంటనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలనీ, సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ పూర్తిగా రద్దు చేయాలనీ, సింగరేణిలో సంవత్సరానికి ఐదు నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులు తవ్వకాలు చేపట్టాలన్నారు. గత కొన్ని సంవత్సరాల కాలం నుండి సింగరేణిలో మారుపేర్ల సమస్యతో సతమతమవుతున్న సమస్యను వెంటనే పరిష్కరించాలనీ కోరారు. సింగరేణిలో దాదాపుగా 30 వేల మంది కాంటాక్ట్ కార్మికులు క్యాజువల్ లేబర్ వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలనీ, అకారణంగా డిస్మిస్ కాబడ్డ కార్మికులకు ఒక దప ఉద్యోగ అవకాశం కల్పించాలనీ, గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న సర్ఫేస్ ఖాళీలను సీనియార్టీ ప్రకారం భర్తీ చేయాలనీ, సింగరేణిలో కొనసాగుతున్న డిప్రెషన్ల దందాను రద్దు చేయాలనీ కోరారు. ఓసీపీకి వెళ్లిన కార్మికులకు పే ప్రొటెక్షన్ మరియు కేటగిరి ప్రొటెక్షన్ కల్పించాలని, ఓవర్ మాన్ ట్రేడ్స్ మెన్ ఈపి ఆపరేటర్ అనారోగ్యాల గురై మెడికల్ అండ్ ఫిట్ అయితే అదే డెసిగ్నేషన్ కల్పించాలి. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు టి శ్రీనివాస్, బత్తిని సుదర్శన్ గౌడ్, నామల శ్రీనివాస్, ఈ రెంటి శ్రీధర్, నరేష్, మెరుగు కిరణ్, ఖడ్గం శరత్, వెంకన్న, మల్లేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. ..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని పిలుపు.**

*చిట్యాల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని జూకల్ బిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ అధ్యక్షతన శనివారం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర



జ్యోతి లు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి అమలుపరచడంలో పూర్తిగా వైఫల్యం చెందారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం , బి ఆర్ ఎస్ ప్రభుత్వ ఆయాంలో కొనసాగించిన సంక్షేమ పథకాలను అమలు పరచలేని స్థితికి దిగజారిందని విమర్శించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, పె న్షన్ లు ఇచ్చినా పాపాన పోలేదని ఆరోపించారు. రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ ను సైతం సీఎం రేవంత్ రెడ్డి కోల్పోయారని తెలిపా రు . తెలంగాణ రాష్ట్ర ప్రజల స్థితిగతులను ఆకలింపు చేసుకున్న మాజీ సీఎం కెసిఆర్ పదేళ్లపాటు సుపరిపాలనను అందించారని గుర్తు చేశారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ పీ దావు వినోద వీరారెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు మల్లక్క, నాయకురాలు శ్రీదేవి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కర్రే మంజుల అశోక్ రెడ్డి, తొట్ల ఐలయ్య, మండల యూత్ అధ్యక్షుడు తౌ టం నవీన్ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్, మండల ప్రధాన కార్యదర్శిలు ఏరుకొండ రాజేందర్, రవీందర్ రెడ్డి, రమణ చారి, కుమార్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సింగరేణిలో పెరిగిన రాజకీయ జోక్యం

**సింగరేణిలో కొరబడిన జవాబుదారి తనం**

**సింగరేణి అభివృద్ధికి దశల వారీగా పోరాటాలు**

**ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్**

*భూపాలపల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*

గత ఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 30 వేల కోట్లు బకాయి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో 33 వేల బకాయి పెరిగిందని, సింగరేణిలో గతం కంటే రాజకీయ జోక్యం ఎక్కువైందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆరోపించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కార్మిక సమస్యలపై




యాజమాన్యం జవాబుదారితనంగా పనిచేయడం లేదని అన్నారు. స్ట్రక్చర్ మీటింగ్లో నిర్ణయాలు అలవెన్స్ లు, క్యాడర్ స్కీం, మారుపేర్లు, డిస్మిస్లు స్ట్రక్చర్ మీటింగ్ లో జరిగిన ఫలాలను చిన్న చిన్న సమస్యలు అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంకా రాజకీయ జోక్యంతో అనేక పైరవీలు ట్రాన్స్ఫర్లు విచ్చలవిడిగా డబ్బులు తీసుకొని చేస్తున్నారని అన్నారు. కోడ్ ఆఫ్ డిస్నిన్ పేరుతో అనేక స్కీములను వాయిదా వేస్తున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే రెట్టింపు పైరవీలు జరుగుతున్నాయని అన్నారు. అట్లాగే నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయకపోవడమే కాకుండా ప్రైవేటు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి ఉత్పత్తి ఉత్పాదకాలను అప్పజెప్పి సింగరేణిని నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. సింగరేణికి నూతన గనులు రాకుంటే భవిష్యత్తు లేదని, సింగరేణి అభివృద్ధి కోసం కొత్త బావుల ఏర్పాటు కోసం కార్మిక సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం పై ఒత్తిడి తేవడానికి ఏఐటీయూసీ దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. భవిష్యత్తులో సింగరేణి అభివృద్ధి కోసం చేసే ప్రయత్నంలో ఇతర సంఘాలు కూడా కలిసి రావాలని, ఒక ఏఐటీయూసీని బాధ్యులుగా చేసి ఇతర సంఘాలు ఆరోపించడం సరైనది కాదని, సింగరేణి అభివృద్ధిలో మాతోపాటు కలసి రావాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో కార్మికుల్లో ముందు దోషులుగా మీకు చుక్క ఎదురవుతుందని అన్నారు. ఉంటారని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురుజ పెల్లి సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ నాయక్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త



# ఢిల్లీ లోభారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయం

**డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి**

**జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి**

*భూపాలపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ప్రెస్ నోట్ విడుదల చేయడం జరిగింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అక్కడ ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని రాహుల్ గాంధీ, అరవింద్ క్రేజివాల్ హామీలను ప్రజలు నమ్మలేదని ఆప్ మరియు కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో తాజా ఫలితాలను బట్టి అర్థమవుతోందన్నారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయం అని కాంగ్రెస్ మరియు ఆప్ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసిన ప్రజలు వారిని తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనుకున్నారని,గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బిజెపి కి పూర్తి మద్దతుని ఇచ్చారని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రానున్న తెలంగాణ ఏ ఎన్నికల లో ప్రజలు భారతీయ జనతా పార్టీ ని గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఒత్తిడిని జయించడానికి మార్గమే ధ్యానం

*భూపాలపల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో విద్యార్థులకు సింగరేణి సర్వాత్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం సుభాష్ కాలనీ వారు ధ్యానం పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడి జయించవచ్చని, ఆరోగ్యంగా ఉండడం ద్వారా మనం లక్ష్యాలను సాధించవచ్చని ధ్యానం ద్వారా ఆహ్లాదకరమైనటువంటి జీవితాన్ని గడపవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్ .రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ధ్యానం పై అవగాహన కల్పించడానికి విచ్చేసిన సింగరేణి సర్వాత్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థులు విద్యతో పాటు మానసిక ఒత్తిడిని జయించడానికి ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని కావున ప్రతి ఒక్కరు నిత్యం ధ్యానం చేయడం ద్వారా మనం అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని ఈ సంధర్భంగా దిశా నిర్దేశం చేశారు. అవగాహనలో భాగంగా విద్యార్థులకు ధ్యానం ఎలా చేయాలో ప్రదర్శించి చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణపురంలో బీజేపీ శ్రేణుల సంబరాలు

*గణపురం ఫిబ్రవరి 08 ప్రభాతవార్త*



ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ గెలుపొంద డంతో గణపురం మండలం కేంద్రంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గణపురం మండల కేంద్రంతో పాటు చెల్పూర్ గ్రామంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావ్ మాజీ అధ్యక్షులు జిట్టబోయిన సాంబయ్య సీనియర్ నాయకులు సోమ దామోదర్, గుండా సంపత్ బూత్ అధ్యక్షులు కూకట్ల నరేందర్, వడ్డెం రాజశేఖర్, వేముల రమేష్ భూక్య హరిలాల్ తుమ్మల్ల నరేష్ కంకణాల వంశీ మర్రి కుమార్ బిల్లా దేవేందర్ డాకూరి కృష్ణారెడ్డి తూముల శివ, కుక్కల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి8,(ప్రభాతవార్త): ఇటీవల అసెంబ్లీలో ఎస్సీల ఎబిసిడి వర్గీకరణ బిల్లును ఆమోదించిన సందర్భంగా శనివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎస్సీలను చిన్నచూపు చూశారని, దళితులకు ప్రాధాన్యత లేకుండా చేశారని మండిపడ్డారు.



కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేస్తూ వారు అన్ని విధాల అభివృద్ధి చెందేలా ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసిందని అన్నారు. దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేసి దళితులకు న్యాయం జరగాలని అదే విధంగా దళిత కులాలు సామాజిక న్యాయం ప్రాతిపదికన ఏ కులాలకు, ఏ మతాలకు వ్యతిరేకం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్ని విధాల కృషిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పరెడ్డి, దళిత సంఘాల నేతలు, కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు ఎమ్మెల్యే పరామర్శ

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి8,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను శనివారం ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ పరామర్శించారు. ఈ మేరకు నెల్లికుదురు మండలం పార్వతమ్మగూడెం గ్రామస్థుడైన సురేష్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అతన్ని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో వివిధ కారణాలతో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికి ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా, మండల నాయకులు, మాజీ వార్డు కౌన్సిలర్లు ఉన్నారు.

## డిఈఐసిని తనిఖీ చేసిన డియంహెచ్‌వో

**-డాక్టర్ జి.మురళీధర్**

మహబూబాబాద్,ఫిబ్రవరి8,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులకు వచ్చిన రిఫరల్ కేసులకు ఫిజియోథెరపి, వినికిడి లోపం ఉన్న వారికి మానసిక సమస్యలు ఉన్న వారికి ఆరోగ్య సేవలు అందించాలని అదేవిధంగా రాష్ట్రీయ సేవలు విధిగా అందించాలని సమయపాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రావణ్‌కుమార్, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, వసుమతి, విగ్నేశ్వర్, నాగరాజు, గంగాధర్, శిరీష, మాలత, బాలాజి, రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**-కాంగ్రెస్ జిల్లాపార్టీ నాయకులు యుగంధర్‌రెడ్డి**

మరిపెడ,ఫిబ్రవరి8,(ప్రభాతవార్త): శ్రీ అచ్చమ్మబాయి అమ్మవారి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బీచురాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జర్పుల తండా



గ్రామంలో నూతనంగా నిర్మించిన అచ్చమ్మబాయి అమ్మవారి ఆలయంలో విగ్రహ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నూకల అభినవ్‌రెడ్డి, పానుగోతు రాంలాల్, తండా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలకు స్థలాన్ని కేటాయించాలి

కురవి,ఫిబ్రవరి8,(ప్రభాతవార్త): కూల్చిన పాఠశాల స్థలంలో కొంత స్థలాన్ని ఆశ్రమ పాఠశాలకు కేటాయించాలని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ కోరారు. శనివారం తహశీల్దారుకు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ గత 70సంవత్సరాలుగా విద్యార్థులకు సేవలందించిన ఈ స్థలాన్ని ప్రైవేట్ కమర్షియల్ అవసరాలకు వినియోగించకూడదని ఈ స్థలాన్ని విద్యారంగానికి కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. విద్యా ప్రయోజనాల కోసం స్థలాన్ని కేటాయించకపోతే ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. పాత ఫర్నిచర్‌ను ప్రభుత్వ నిబంధనల మేరకు వేలంపాట నిర్వహించాలన్నారు. వేలంపాట ద్వారా వచ్చిన నిధులను విద్యార్థుల సంక్షేమానికి ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత, రమాదేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## నల్లెల మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి మృతి

కురవి,ఫిబ్రవరి8,(ప్రభాతవార్త):



మండలంలోని నల్లెల గ్రామ మాజీ సర్పంచ్ వై.సుధాకర్‌రెడ్డి శనివారం తెల్లవారు జామున ఆకస్మికంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎంపి మాలోతు కవిత వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి మృతి గ్రామానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నట్లు తెలిపారు. వారి అంతిమయాత్రలో జిల్లా నాయకులు, ప్రజలు, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నివాళులు అర్పించిన వారిలో ప్రముఖ న్యాయవాది రచనారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తోటల లాలయ్య, రవినాయక్, నెహ్రూనాయక్, బోడ శ్రీను, బాదె నాగయ్య, ఎల్ల శ్రీనివాస్‌రెడ్డి, గుండెబోయిన సూరయ్య, వెంకట్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## విజేతలకు బహుమతుల అందజేత

మరిపెడ,ఫిబ్రవరి8,(ప్రభాతవార్త): యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మరిపెడ బంగ్లా బ్లాక్‌స్థాయి క్రీడా పోటీల్లో విజేతలైన



క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి టి.సుస్మిత ఎల్లంపేట, ద్వితీయ బహుమతి వీరారం గ్రామ బాలికలు గెల్చుకున్నారు. బాలుర వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి మరిపెడ బంగ్లా విద్యార్థులు ద్వితీయ బహుమతి విస్సంపల్లి విద్యార్థులు గెల్చుకున్నారు. వీరికి ఆర్‌జెఆర్ఎం కళాశాల ప్రిన్సిపల్ బానోత్ లక్‌పతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఈటిలు, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ వీరన్ననాయక్, లునావత్ అఖిల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డిజిటల్ ఆంగ్ల బోధనపై శిక్షణ

మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి8,(ప్రభాతవార్త):



జిల్లాకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ఆధారిత డిజిటల్ ఆంగ్ల బోధనపై శిక్షణను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలానుగుణంగా మారుతున్న బోధన పద్ధతులను స్వీకరించడం, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బోధనను ఆకర్షణీయంగా రూపొందించడం ప్రతి ఉపాధ్యాయుని బాధ్యత అన్నారు. ఈ శిక్షణలో ఎస్ఆర్‌పి భూక్య లచ్చు ఐఎఫ్‌బి ప్యానెల్ వినియోగాన్ని వివరించారు. పదొవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన శిక్షణ, స్ట్రాటజీలను రామ్మోహన్ వివరించారు. డిజిటల్ కంటెంట్, ఎల్ఎంఎస్, ఓపెన్ ఎడ్యుకేషన్ రిసోర్స్ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎంఒ ఆజాద్ చంద్రశేఖర్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, జిల్లాలోని ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

బయ్యారం,ఫిబ్రవరి8,(ప్రభాతవార్త):



ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై నిర్జీవ ప్రదేశానికి ఇరువైపుల చికెన్ వ్యర్థాలను షాప్ యజమానులు పడవేయడంతో వార్త దినపత్రికలో వచ్చిన బయ్యారంలో అనధికార చికెన్‌షాప్‌లతో కలుష్య ప్రభావం అనే కథనాన్ని ప్రచురించగా స్పందన లభించింది. బయ్యారం, జగ్గుతండా గ్రామ పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, కొర్ర ఉష తమ సిబ్బందితో కోళ్ల వ్యర్థాలను తొలగింపజేశారు. మండలంలోని చికెన్‌షాపుల యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. చికెన్ వ్యర్థాలపై బయట పడవేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోళ్ల వ్యర్థాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను చూసి పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి దేవేందర్ వార్త దినపత్రిక దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారం అయ్యేలా కృషిచేసినందున అతనితో పాటు వార్త దినపత్రిక విలేఖరిని పలువురు అభినందించారు.

## నెహ్రూనాయక్‌ను పరామర్శించిన బండి పుల్లయ్య

మహబూబాబాద్,ఫిబ్రవరి8,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూనాయక్ మాతృమూర్తి భూక్య లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి ఇమామ్‌లు శనివారం వారి స్వగ్రామం కాకులబోడు తండాకు వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నెహ్రూనాయక్‌ను పరామర్శించిన ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన రేవంత్ ప్రభుత్వం

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు.**



*తొర్రూరు,ఫిబ్రవరి 08,ప్రభాతవార్త,*

ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వమని మాజీమంత్రి పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని దీనికి నిదర్శనం ఢిల్లీలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ సాధించలేక పోయిందని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించు కోలేదనీ,పంటలకు నీళ్ల ఇవ్వలేని,కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులకు మీ సేవా దరఖాస్తుల పేరిట ఇంకా ఎన్నిసార్లు ప్రజలను మోసం చేస్తున్నదనీ అన్నారు.ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ కుల గణనలో వివరాలు తీసుకుంటున్నారని గ్రామ సభల పేరిట డ్రామాలు చేస్తున్నారని,పథకాల పేరిట ఇన్నాళ్లు మీరు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసం చేసిన గారడీ కోసమేనా? అని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పాలనలో దరఖాస్తు లేకుండా,దస్త్రంలేకుండా తెలంగాణలో పథకాలు అమలు చేయడం జరిగిందని,దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప,14 నెలల పాలనలో మీరు చేసింది,ఏమి లేదని దరఖాస్తుల పేరిట కాలం వెళ్లదీయడం మానేసి,పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసే విధంగా పాలన చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వా నికి సూచించారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ తూర్పాటి పాండు మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ మండల,పట్న అధ్యక్షులు పసుమర్తి సీతారాములు,బిందు శ్రీనివాస్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,పట్టణ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన నల్లాన్ వంశస్థులు

*మరిపెడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:*



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని సుప్రసిద్ధ స్వయంభు మాకుల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం ఆలయ అనువంశీయులు, రిటైర్డ్ ప్రొఫెసర్ చింత పట్టణ గోమటం శ్రీ బాబు రమాదేవి, ఆస్ట్రాలజి ఖమ్మం వారు బురుగడ్డ హరికుమార్ చార్యులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తులు లక్ష్మణచార్యుల వారికి పెరుమళ్ల శేష వస్త్రాలు అందజేశారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో తులతూగాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఐక్యవేదిక ధర్నాను విజయవంతం చేయండి

*తొర్రూరు,ఫిబ్రవరి 08,ప్రభాతవార్త*



పార్లమెంటలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 10వ తేదిన ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్పీ చట్టం తేచ్చేది లేదని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ స్పష్టం చేసిందని,పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టే బడ్జెట్ కావాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరగే ధర్నాకు అన్ని రంగాల కార్మికులు,ప్రజాసంఘాలు నాయకులు,ప్రజలు,పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు సోమిరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యకుబ్,జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య,రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి,నాయకులు జమ్ముల శ్రీనివాస్,మార్క సాంబయ్య,బోర స్వామి,కె డోనక దర్గయ్య,దొమ్మటి సోమయ్య,సాయిమల్లు,సుధాకర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## స్వాముల కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి : ఆలయ చైర్మెన్

*నర్సింహులపేట,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*



మండలంలోని జయపురం గ్రామంలోని అతిపురా తన ఆలయా ల్లోని వేణుగోపాల స్వామి, సీతారామ స్వామి స్వాముల కళ్యాణానికి ఏర్పాట్లు పేర్తిచేసినట్లు ఆలయ చైర్మెన్ నెలకూర్తి అశోక్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. .స్వాముల ఆలయాల్లో శనివారం నుండి బ్రహ్మోత్స వాలు ప్రారంభమయ్యాయని, విశేషం ఏమిటంటే వేణుగోపాలస్వామి,సీతారామస్వాముల ఆలయాలు వేర్వేరుగా ఉన్నప్పటికి కళ్యాణం మాత్రం ఒక్కటే మండపం,ఒక్కటే ముహూర్తంలో వేదమంత్రాల మధ్య పూజారులు నిర్వహిస్తారన్నారు.శనివారం ప్రారంభమైన బ్రహోత్సవాలు ఈ నెల 14వరకు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

## ఢిల్లీ లో బిజెపి ఘన విజయం

**మండలంలో సంబరాలు**

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 8*

ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం పై మండల బిజెపి హర్షం వ్యక్తం చేశారు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి శనివారం సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పంజాల దేవరాజు గౌడ్ మాట్లాడుతూ మినీ ఇండియా ఢిల్లీ ఆప్ నేత కేజ్రీ వాల్ మోసాలను భరించలేకపోయిందని సుపరిపాలనా దక్షుడు ప్రధాని మోడీ జనాకర్షణతో తెలంగాణలో త్వరలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాసాని ప్రభాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి డా.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు విజేందర్ పాల్గొన్నారు.

## ఢిల్లీలో గెలుచుడే కాదు ..మన తెలంగాణ గల్లీలో గెలవాలి

**బిజెపి మండలాధ్యక్షుడు నాయని శ్రీనివాస్**

*బయ్యారం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 8.*



ఢిల్లీలో బిజెపి విజయ దుందుభి మోగించడంతో బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బయ్యారం బస్టాండ్ సెంటర్లోని టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఢిల్లీలో గెలుచుడే కాదు దేశమంతా గెలవబోతున్నామని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రేపటి స్థానిక ఎన్నికల పోరులో కూడా బిజెపి పార్టీ జెండా ఎగరవేస్తామని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సుస్థిర పాలన అందిస్తుందని ప్రజలలో విశ్వాసం మరింత పెరిగిందనడానికి ఢిల్లీ విజయమే నిదర్శమని అన్నారు. మండల నాయకులు తుమ్మల శ్రీను,బిజ్జా కనకయ్య,దిడ్డి వీరబాబు,రామారావు, ఉపేంద్ర పాల్గొన్నారు

## సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

*గార్ల, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:*

ఈనెల15న రాష్ట్ర గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్రప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించి అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలని లంబాడిల ఐక్యవేధిక రాష్ట్రఅద్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ కోరారు. సంతు శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని కోరుతు రాష్ట్రమంత్రి దుద్దిరాల శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలతో వినతిపత్రం అందించి కోరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు సంతు సేవాలాల్ మహరాజ్ జయంతిన ప్రతి బంజారా ఆడపడుచులకు లంబాడ అద్దాల వేషధారణ వస్త్రాలు రాష్ట్రప్రభుత్వం ప్రతిఇంటికి అందించి ప్రోత్స హించాలన్నారు. జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడానికి 10కోట్ల రూపాయల బడ్జెట్‌ను విడుదల చేయాలని ఆయన కోరారు. మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించి బంజార ఆడపడుచులకు లంబాడిల వేషధారణ, బడ్జెట్ కెటాయింపు విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి సంప్రదింపులు చేసి మంజూరుకు కృషి చేస్తానని తెలిపినట్లు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ పెర్కొన్నారు.

## అస్పత్రిలో కార్యకర్తలను పరామర్శా : ఎమ్మెల్యే డా.మురళినాయక్

*నెల్లికుదురు,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*



మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై మహబాద్‌లోని ఏరియా అస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన క్రమంలో స్పందించిన ఎమ్మెల్యే డా.మురళినాయక్ వెంటనే ఏరియా అస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏరియా అస్పత్రికి వెళ్ళి నీకు ఏం కాదని,నేనున్నానని భరోసా కల్పించారు.సురేష్‌ను మెరుగైన వైద్యం అధించాలని అస్పత్రి వైద్యులకు సూచించారు.అదే విదంగా వివిద అనారోగ్య కారణాల వలన అదే అస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పరామర్శించి,పలుకరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండలానికి చెందిన డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,మండల యూత్ అద్యక్షులు మద్ది రాజేష్‌తోపాటు పలువురున్నారు.

## క్రీడాకారులకు ఆట దుస్తులు అందజేత

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 8*

మండలంలోని చిన్నముప్పారం గ్రామ క్రికెట్ టీంకు రాజీవ్ సెంటర్ యూనివర్సల్ కింగ్స్ స్పోర్ట్స్ డ్రెస్ లు దాతలు ఆది చందు,పాశం యాకంభ్రం శనివారం క్రీడాకారులకు అందజేశారు యువతను ప్రోత్స హించి ఆటల్లో ముందుండి ప్రతిభ చూపాలని క్రీడాకారులను ప్రోత్స హించారు ఈ కార్యక్రమంలో రాయిలి శేఖర్,కారుపోతుల అశోక్, కామినేని హరికృష్ణ,దాసరి ఉప్పలయ్య,కారుపోతుల సతీష్, సుదగాని వెంకట్రాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో వరస చేరికలు

## పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సీతక్క

*కొత్తగూడ ఫిబ్రవరి 8 ప్రభాత వార్త*

మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కొత్తగూడ,గాంధీనగర్ కార్యకర్తలు యాదగిరి కిరణ్ కుమార్, సిద్ధబోయిన కిషన్,సిద్ధబోయిన నాగేశ్వరరావు, మల్లెల సురేష్, సిద్ధబోయిన సురేష్ ,మల్లెల నరేష్ , మల్లెల చిట్టిబాబు, మల్లెల లక్ష్మీనారాయణ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి ములుగు పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. టిఆర్ఎస్ పార్టీలో నాయకుల ఒంటెద్దు పోకడలు , క్రమశిక్షణ లేకుండా ఇష్ట రీతిలో వారి ప్రవర్తన తీరు ఎవరికి వారే యమునా తీరు అన్నట్లుగా కార్యకర్తలను పట్టించుకోకపోవడం బిఆర్ఎస్ పార్టీ విధివిధానాలు మాకు నచ్చకపోవడంతో... పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి చిన్న కష్టం వచ్చినా మండల కమిటీ వెంటనే స్పందించి అట్టి కుటుంబాలకు అండగా ఉంటున్న తీరు కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇచ్చి కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న విధానం కాంగ్రెస్ పార్టీ యొక్క సంక్షేమ పథకాలు నిస్వార్ధంగా ప్రజల్లోకి చేరడం మండలంలో ఎన్నడూ లేని విధంగా ప్రధాన రహదారుల రోడ్లు, సీసీ రోడ్లు కల్వర్టులు పలు అభివృద్ధి పనులు చేస్తున్న తీరు ప్రజల మనసులో చెదరని ముద్రల గుర్తుండిపోతాయని, సీతక్క నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం మా అదృష్టమని కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వీరనేని వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, కంగాల నాగేశ్వరరావు మండల నాయకులు సిద్ధబోయిన లక్ష్మీనారా

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

*గంగారం ఫిబ్రవరి 08ప్రభాతవా ర్త*

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం కై ఈరోజు గంగారం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్)రాష్ట్ర నాయకుడు బూర్క వెంకటయ్య పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సమ్మక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, గృహజ్యోతి, గృహలక్ష్మి, రైతురుణమాఫీ తదితర సంక్షేమ పథకాలను పేద ప్రజలకు వర్తింపచేయాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న నేటి వరకు అమలు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంగా భావిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని వెంటనే నిలిపివేసి సంక్షేమ పథకాల అమలు కోసం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఇడంపాక శ్రీశైలం,లక్ష్మయ్య, కాంతారావు, జజ్జరి సమ్మయ్య, వీరస్వామి, రవికుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

*కొత్తగూడ ఫిబ్రవరి 8 ప్రభాత వార్త*

మండలం లోని కార్లాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు



కోరం సతీష్ తల్లి కోరం ఉప్పమ్మ ఇటీవల మృతి చెందగా శనివారం నిర్వహించిన ఆమె దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్యతో పాటు పార్టీ నాయకులు ఉప్పమ్మ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయినేని ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చొప్పరి కుమార్, యాదగిరి కిరణ్ , సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు కేదాసు ప్రసాద్ పాల్గొన్నారు.

## కొత్తగూడలో బీజేపీ సంబరాలు

*కొత్తగూడ ఫిబ్రవరి 8 ప్రభాత వార్త*

దేశ రాజధాని ఢిల్లీ లో భారతీయ జనతా పార్టీ దాదాపు 50 శాసనసభ స్థానాలను గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా శనివారం మండల అధ్యక్షులు యాదగిరి మురళి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి,స్వీట్ల పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడనవీన్ నాయక్,



బీజేపీ జిల్లా నాయకుడు గుగులోత్ స్వామి నాయక్ మాట్లాడుతూ అక్షరాస్యత అధికంగా గలిగిన ఢిల్లీ ప్రజలు భాజపాను ఆదరించడం చూస్తుంటే దేశ ప్రజలలో కూడా మార్పు మొదలైందని, అదేవిధంగా కాంగ్రెస్ జీరో స్థానాలకు పరిమితం కావడం చూస్తుంటే రానున్న ఎన్నికలు అన్నింటిలో కూడా బిజెపి విజయకేతనం ఎగురవేయడం తథ్యమని అన్నారు. అదేవిధంగా వచ్చే తెలంగాణ ఎన్నికలలో కూడా భాజపా అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి మధు, కోశాధికారి తుపాకుల పరుశురాం, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగాపురం బిక్షపతి, మండల అధ్యక్షుడు మామిడి యాకయ్య, సీనియర్ నాయకుడు బానోత్ హరిలాల్, బూత్ అధ్యక్షులు పిన్నింటి రవీందర్, వాసు, బాధవత్. అనిల్, మద్దెల సారయ్య,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అస్వస్థతపై ఎమ్మెల్యే సీరియస్

### గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

*గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల విద్యాలయంలో ఈనెల 7న పలువురు విద్యార్థులు వాంతులు విరేచనాలతో అస్వస్థతకు గురైన సంఘటనపై మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సీరియస్‌గా స్పందించారు. ఈమేరకు శనివారం దామరవంచ గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గురుకులం ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకున్నా సహించేది లేదని చెప్పారు. శుక్రవారం నాటి సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎస్ఎస్‌సి పరీక్షలు దగ్గరపడుతున్నందున విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఆరుగురు విద్యార్థులకు ఒక టీచర్ చొప్పున ఉంచి వారిని పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వారికి పౌష్టికాహారం అందించాలని అన్నారు. విద్యార్థులతో కూడా మాట్లాడిన ఎమ్మెల్యే గురుకులంలో వారికి అందిస్తున్న సేవల గురించి, ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

**సందర్శించిన డిఎంహెచ్ఓ...**

దామరవంచ గురుకులాన్ని మహబూబాబాద్ డిఎంహెచ్ఓ మురళీధర్ కూడా శనివారం సందర్శించారు. గురుకులంలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన నేపథ్యంలో శనివారం కూడా ఆ ప్రాంగణంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈనెల గూడూరు సిహెచ్‌సిలో చికిత్స పొందిన నలుగురు విద్యార్థులు శనివారం ఉదయం తిరిగి గురుకులానికి రాగా అందులో ఒక విద్యార్థి ఇంకా పూర్తిగా కోలుకోలేదని గుర్తించిన వైద్యులు అదేరోజు తిరిగి సిహెచ్‌సికి తరలించారు. ఆయన వెంట ప్రోగ్రాం అధికారులు సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, ఎస్‌యుఓ రామకృష్ణ, ఆర్‌సిఓ హరిసింగ్ ఉన్నారు.






## తండాల్లో గుడుంబా దాడులు

*గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

మండలంలోని ఎర్రకుంటతండా, సురేష్‌నగర్‌తండాల్లో శనివారం పోలీస్, ఎక్సైజ్‌శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గుడుంబా దాడులు నిర్వహించారు. ఈ




సందర్భంగా 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 10 లీటర్ల గుడుంబా, 30కిలోల బెల్లం, 2 కిలోల పటిక పట్టుకున్నట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఈమేరకు ఎర్రకుంటతండాకు చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం తండావాసులను సమావేశ పరచి గుడుంబా వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ దాడుల్లో గూడూరు సిఐ జి సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ రాజేశ్వరిలతో పాటు పోలీసు, ఎకైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకుడు

*గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు భూక్య మంగీలాల్‌నాయక్ ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మురళీనాయక్ కాంగ్రెస్‌లో చేరిన మంగీలాల్‌నాయక్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంగీలాల్ మాట్లాడుతూ తనతో పాటు మరో 50 మంది కూడా స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రభాతవార్త, వరంగల్ కలెక్టరేట్ :

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చైర్పర్సన్ హోదాలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ లతో కలిసి జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను పర్యాటక రంగం అభివృద్ధి చెందడానికి అనేక అవకాశాలు కలవని, ఆ దిశగా పర్యాటక ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వలన పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లాలోని మొగిలిచర్ల గ్రామంలో ఏకవీర దేవాలయాన్ని ప్రణాళిక బద్ధంగా పునరుద్ధరణ చేసి యునెస్కో లో గుర్తింపు పొందే స్థాయికి తీసుకోరావాలన్నారు. దీనికిగాను రెవెన్యూ, పురావస్తు శాఖ, కూడా అధికారులు, చరిత్రకారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏకవీర దేవాలయం పునరుద్ధరణకు చెప్పట్టాల్సిన పనులు, కావలసిన నిధులపై సవివరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. దేవాలయ ప్రాంతాన్ని రెవిన్యూ శాఖ హద్దులను ఏర్పాటు చేసినందున చెట్లతో గ్రీన్ ప్రహరీని ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాన్ని చదును చేసి, పురాతన బావిని పరిశుభ్రం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏకవీర దేవాలయం సమీపంలో ఉన్న ప్రాశస్తం గల వివిధ రకాల 55 శిల్పాలను దేవాలయ ప్రాంగణంలోకి తరలించి శిల్పాల పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గల 20 ప్రాంతాలలో ఐదు ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి నిధుల మంజూరి కొరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. పాకాలలో బోటింగ్, బట్టర్ ఫ్లయ్ పార్క్, కాటేజ్ లు ఏర్పాటు చేసి ఇప్పటికే ఎకో టూరిజం గా అభివృద్ధి చేయడం జరిగిందని, వివిధ రకాల పక్షులతో ప్రత్యేకంగా పక్షుల పార్క్, పురావస్తు శాఖ మ్యూజియం కూడా ఏర్పాటు చేసి మరింత బలోపేతానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం పర్యాటక రంగం ప్రోత్సహిస్తున్న హోమ్ స్టేలో భాగంగా పాకాల సమీపంలో కోయ తెగ ఉన్న గ్రామాన్ని గుర్తించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిల్పారామం ఏర్పాటు 3 నుండి 5 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రతి పర్యాటక ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటుచేసిన సుమారు 500 యువ టూరిజమ్ క్లబ్ లకు పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇంటాక్ట్ కో కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు, రెవెన్యూ, పురావస్తు, దేవాదాయ, అటవీ, గిరిజన సంక్షేమ , జి డబ్ల్యూ ఎం సి, శాఖల అధికారులు, చరిత్రకారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:



శ్రీ కాళేశ్వరముక్తేశ్వర స్వామి దేవస్థానంలో నేడు ఆదివారం జరుగనున్న మహా కుంభాభిషేకం చివరి రోజు మహోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.

ఇందులో భాగంగా విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఉదయం 6 గంటల వరకు విధులకు హాజరై, తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 9వ తేదీ ఆదివారం ఉదయం 7.30 గంటల నుండి 10 గంటల వరకు ప్రాత:సూక్త మంత్ర పఠనం, ప్రాత:కాల పూజలు, రుద్రహవనము, జయాదులు, బలిప్రధానము, మహా పూర్ణాహుతి ఉంటుందని, 10.42 నిమిషాలకు మహా కుంభాభిషేకం, హారతి, మంత్ర పుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వినియోగములు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమర్థంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. భక్తులు గోదావరిలో కి స్నానాలకు వెళ్ళొద్దని, ఏర్పాటు చేసిన పంపుల వద్ద. మాత్రమే పుణ్య స్నానాలు ఆచరించాలని సూచించారు. గజ ఈతగాళ్ళు నిరంతర గస్తీ నుర్వహించాలని, భక్తులు గోదావరిలోకి స్నానాలకు వెళ్లకుండా నియంత్రణ చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు జిల్లా యంత్రాంగం సలహాలు సూచనలు పాటించాలని ఏదైనా ఇబ్బంది ఎదుర్కొంటే వెంటనే సహాయ శిబిరాలను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి



ములుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :

ఈరోజు ములుగు మండలం లోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ గారి అధ్యక్షతన నిర్వహించిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందని అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరు నాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క గారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, టిపిసిసి సభ్యులు మల్లాడి రాంరెడ్డి, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బైరెడ్డి భగవాన్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలి**

**10 యేండ్లు పాలించిన కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిండు**

**రైతును రాజు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసింది**

**రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క**

## చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో తుమ్మచెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని రూతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు కూలీ సంఘం బాధ్యులు శనివారం గ్రామిన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని చెరువులో ఉండబడిన తుమ్మలను గ్రామ మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి మిషన్లతో కోయించి మూడు ట్రాక్టర్ల తుమ్మ కర్రలను వరంగల్‌కు తరలించారన్నారు.

ఇది గ్రామ ప్రజల సొత్తు, తన స్వార్థ్యం కోసం గ్రామ వనరులను కొల్లగొట్టి అమ్ముకోవడం సరికాదన్నారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి అమ్మిన డబ్బులను తరిగి గ్రామపంచాయతీలో సమ చేయాలన్నారు. పరిశీలించిన వారిలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు అందే లక్ష్మినారాయణ, సంఘం గ్రామ కార్యకర్తలు జిల్లా నాయకులు అందె లక్ష్మినారాయణ, వెంకట్రాములు, నరసింహరాములు, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాల నిర్వహణలో నిర్లక్ష్యం ఉపేక్షించం

గూడూరులో పర్యటించిన జిల్లా కలెక్టర్

గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



వసతిగృహాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గూడూరులో నిర్వహిస్తున్న గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలతో పాటు మండలంలోని బ్రాహ్మణపల్లిలో నిర్వహిస్తున్న కస్తూర్బాగాంధీ బాలికల గురుకులాన్ని జిల్లా కలెక్టర్ శనివారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతిగృహాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను సంబంధిత వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూను పక్కాగా పాటిస్తూ విద్యార్థులకు ఆహారం అందివ్వాలని, నిల్వ చేసిన ఆహార పదార్థాలను విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం సిలబస్ పూర్తి చేస్తూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి స్థితి గతులను ప్రతినిత్యం



గమనించాలని, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య వివరాలను నమోదు చేస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్, వార్డెన్లు, ఉపాధ్యాయులు నిత్యం పిల్లలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వసతిగృహాల పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకుంటూ శానిటేషన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కూడా మాట్లాడి వారి విద్యా స్థాయిలను పరిశీలించారు. వారికి అందిస్తున్న భోజనం, విద్య గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న రాత్రి భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. ప్రత్యేకాధికారులు ప్రతినిత్యం వసతిగృహాలను తనిఖీ చేస్తూ ఉండాలని కోరారు.

# పల్లెల్లో పాలన ముగిసి ఏడాది !

## స్థానిక సమర తగాదా వేళ !

### పోరు బాటకే సై అంటున్న నేతలు ఇక వరుస

### ఎన్నికల సంబరాలు సమరంలో వర్గాల పోరు!

( పరకాల ప్రభాత వార్త )

పల్లెసీమల్లో పరిపాలన ముగిసి ఏడాది దాటింది. ప్రత్యేకాధికారుల పాలనలో ఏ ఒక్క సమస్యను పరిష్కరించుకోలేక పోయామని ప్రజలు, నేతలు వాపోతున్నారు. రేపో మాపో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందన్న ఆశ నిరీక్షణలో గ్రామీణ ప్రాంత నేతలు ఉత్కంఠతో ఉన్నారు. కులగణన ముగిసింది. ఆ సర్వే ఆధారంగా ఏ వర్గానికి ఎన్ని స్థానాలు రిజర్వేషన్ లు కేటాయించాలనే నిర్ణయం కూడా ఆయా పార్టీల అధిష్టాన వర్గాలు ఖరారు చేసినట్లు ప్రచారం. దాంతో ఆయా గ్రామాల్లోని జనాభాను బట్టి రిజర్వేషన్ తమ వర్గీయులకే వస్తుందని ఆశిస్తున్నారు. తొలుత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికకు నాగార మోగనున్న వేళ ఆసన్నమైంది. ఇక వరుసగా స్థానిక ఎన్నికల సంబరం కొనసాగనుంది. తర్వాత జడ్పిటిసీ, ఎంపిటిసి ల ఎన్నికలకు జాతర మొదలవుతుందని గ్రామీణ ప్రాంత ప్రజలు సంబరపడుతున్నారు. దాంతో ఇక పూర్తి స్థాయిలో పరిపాలన ప్రజలకందుబాటులోకి రానున్నది. తదనంతరం పురపాలక సంఘం ఎన్నిక జరగనుంది. కౌన్సిలర్ లు, చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని అధికార పార్టీ భావిస్తోంది. ఈ క్రమంలో పార్టీ శ్రేణుల్ని ఎన్నికలకు సన్నద్ధమయ్యే చర్యలను పురమాయిస్తోంది. అలాగే ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కూడా సమర్థులైన నేతలకే పార్టీ అభ్యర్థిత్వం ఖరారు చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నాయి. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలు వర్గపోరు ఆధిపత్యం వహిస్తే ఇప్పటికే పరకాల సెగ్మెంట్ పరిధిలో నాలుగు వర్గాలకు చెందిన గ్రూపులు స్థానిక సమరంలో పాల్గొనడానికి తమ అధినాయకులను ప్రసన్నం చేసుకుంటున్నారు. కాగా అధిష్టాన నాయకత్వం పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తోంది. అయితే స్థానిక అధిష్టాన వర్గానికి రాష్ట్ర అధినాయకత్వానికి సమన్వయం కుదిరేనా? అనే దారిద్ర పరిస్థితి నెలకొందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏమైనప్పటికీ స్థానిక ఎన్నికలు ప్రధాన పార్టీలకు ఒక సవాల్ గా పరిణమించనున్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లు

### తీవ్ర ట్రాఫిక్ సమస్య వాహనదారుల ఇబ్బంది

### ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్న వ్యాపారులు

( పరకాల ప్రభాత వార్త )



పరకాల బస్టాండ్ చౌరస్తా లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతుంది. ఆ ప్రాంతంలో వ్యాపారులు రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా తోపుడు బండ్లను ఏర్పాటు చేసి రోడ్డును ఆక్రమించారు. దీంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనదారులు, పాదాచార్యులు నిత్యం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న బండిని తీయాలని వ్యాపారులను ప్రశ్నిస్తే వాహనదారులపై భౌతిక దాడులకు దిగుతూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. దాదాపు 60 ఫీట్లు ఉన్న రోడ్డును వ్యాపారులు 30 ఫీట్లుగా మార్చి యథేచ్ఛగా వ్యాపారులను కొనసాగిస్తున్నారు. రోడ్డు ఇరుకు కారణంగా కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు, పాదాచారులకు ట్రాఫిక్ జాంతో పాటు తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రెండు వాహనాలు ఎదురుపడితే వెళ్లే పరిస్థితి లేదని వాపోతున్నారు. పోలీసులు రోడ్డుకు అడ్డంగా ఉన్న తోపుడు బండ్లను తొలగించాలని వ్యాపారులను హెచ్చరించిన పోలీసులను సైతం లెక్కచేయడం లేదని స్థానికులు చెబుతున్నారు.

## తెలంగాణలో కులగణన సర్వే దేశానికే ఆదర్శం

### సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం గౌడ్

పరకాల ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త )



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే దేశానికే ఆదర్శం అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదో చారిత్రాత్మక ఘట్టమని ఈ కులగణన సర్వే దేశానికి ఆదర్శమని దేశ భవిష్యత్ కోసం భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. దేశంలో తొలిసారి తెలంగాణలో కులగణన చేసి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందన్నారు. దీంతో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీల జనాభా లెక్క తేలిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల కోసం ప్రణాళిక రూపొందించేందుకు కులగణన సర్వేతో సాధ్యపడుతుందన్నారు. బీసీలు రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి కులగణ సర్వే ఎంతో ఉపయోగపడనుందన్నారు. బీసీ కులగణన అనంతరం అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు రాజకీయపరంగా మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణ అంశాన్ని శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం చేయడం అభినందనీయమన్నారు. దేశంలోనే బీసీ కులగణ చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ప్రభుత్వ సహాయ న్యాయవాదికి సన్మానం

పరకాల ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త )

పరకాల న్యాయస్థానంలో ప్రభుత్వ సహాయ న్యాయవాది( ఏ జి పి) గా నియమితులైన లక్కం శంకర్ ను మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆత్మకూర్ మండలం ఓగులాపూర్ సైలని బాబా దర్గాలో జరిగిన కార్యక్రమంలో పరకాల పట్టణ వక్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు మహమ్మద్ జలాలుద్దీన్, సయ్యద్ మైనుద్దీన్ లు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లక్కం శంకర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బాబా ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం జలాలుద్దీన్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న లక్కం శంకర్ కు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా అవకాశం కల్పించాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ కార్యకర్తగా, పరకాల మండలం ఉపాధ్యక్షుడిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విదేయునుగా గుర్తింపు పొందారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని పదేళ్లు పార్టీ మారకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. లక్కం శంకర్ కు ఏజీపీగా అవకాశం రావడం పట్ల ముస్లిం నేతలు హర్షం వ్యక్తం చేశారు.నిబద్ధత, విశ్వాసంతో ముందుకు సాగితే న్యాయవాద వృత్తిలో ఉన్నతస్థానానికి చేరవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హైమద్, ఫరీద్, రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ విజయం చారిత్రాత్మకం నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు

పరకాల ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త )

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయం చారిత్రాత్మకమని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు పేర్కొన్నారు. ఢిల్లీ బీజేపీ గెలుపుతో పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలోబీజేపీ శ్రేణులు బస్టాండ్ చౌరస్తాలో సంబురాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకుంటూ, టపాసులు పేలుస్తూ గెలుపు పై ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ కాళీ



ప్రసాద్ రావు మాట్లాడుతూ... అవినీతిపరులను ప్రజలు ఇంటికి సాగనంపుతారనడానికి ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో దేశం సుభిక్షంగా ఉందని, ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకున్నా రన్నారు. రాష్ట్రంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఢిల్లీలో ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపి, సమర్థ పాలన కోసం బీజేపీని గెలిపించారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలోనూ అవినీతి, అసమర్ధ పాలనతో ప్రజలను వేధిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు సాగనంపడం ఖాయమని అన్నారు. తెలంగాణలోనూ బీజేపీ జెండా ఎగరడం తథ్యమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని విమర్శించారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో ఢిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని, వారిని అవమానిస్తోందని విమర్శించారు. బీసీల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోపరకాల రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ నడికూడ అధ్యక్షుడు ఎరుకల దివాకర్, జయంత్ లాల్, చందుపట్ల రాజేందరెడ్డి ,కొలనుపాక భద్రయ్య, వెజ్జకి పూర్ణ చారి, దగ్గు విజేందర్రావు, సిరంగి సతీష్ కుమార్ కుక్కల విజయ్ సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, సీనియర్ నాయకులు మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య,బండి రవి భాస్కరాచారి ,ఆకుల రాంబాబు ,రాజవీరు, రాజిరెడ్డి ,మహిళ నాయకురాలు వేలిశెట్టి శారద, ఆర్పి సంగీత ,మేకల కోమల ,పరకాల పట్టణ పరకాల రూరల్, నడికొండ మండల బూత్ అధ్యక్షుడు జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబు యాదవ్,రాజేందర్ రావు,దేవరాజ్, బాలాజీ మురళి,నర్సయ్య, రాంబాబు, సంపత్, సాంబయ్య, రాజయ్య, మహేందర్ రెడ్డి,ఎల్లస్వామి, శ్రీను, బిక్షపతి,వీరాస్వామి,చిట్టి బాబు, సదయ్య,మేకల రాజా వీరు సింగవేన రవీందర్ యాదవ్ గూగుల్ రాజిరెడ్డి రవీందర్ రెడ్డితిరుపతి రెడ్డి వజ్రంరాంప్రసాద్,సమ్మిరెడ్డి తిప్పారం సుధీర్,తక్కలపల్లి హరికృష్ణ, జవ్వాజి రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10న కేయూ హెల్త్ సెంటర్‌లో హెల్త్‌క్యాంప్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

విశ్వవిద్యాలయ హెల్త్‌సెంటర్, కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా టీచర్‌ల అసోసియేషన్, అధ్వర్యంలో హన్మకొండ డాక్టర్ వాసవి హాస్పిటల్స్ సౌజన్యంతో విశ్వవిద్యాలయ హెల్త్ సెంటర్‌లో ఈనెల 10వ తేది ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటల మధ్య విమెన్ వేల్నెస్స్ అవేర్నెస్ ప్రోగ్రాం అండ్ హెల్త్ క్యాంపు" నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని మెంబెర్ ఇంచార్జ్ ఆచార్య ఎన్.ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. దీనికి సంబందించిన గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య సి.జే.శ్రీలత, ఆచార్య జే.కృష్ణవేణి, డాక్టర్ బి.రాధిక రాణితో కలిసి ఆవిష్కరించారు.

